వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 3, అక్టోబర్, 2022 16 పేజీలు


## జాతిని ఏకతాటిపై నడిపించిన మహోన్నత వ్యక్తి గాంధీ



16లో..

# హైవే రోడ్డు అస్తవ్యస్తం

- ఇసుకలారీలు దిగబడితే వాహనాలు నిలిచిపోవాల్సిందే..
- పసరా, తాడ్వాయి మధ్యలో హైవేరోడ్డు గుంతలమయం
- అడవిలో ప్రయాణికులకు రవాణా కష్టాలు
- తూ.. తూ.. మంత్రంగా పనులు చేస్తున్న అధికారులు
- కుండపోత వర్షాలకు అధ్వానంగా మారిన జలగలంచ రోడ్డు
- నెలలో నాలుగు దఫాలుగా రోడ్డుకు మరమ్మతు పనులు





2 లో..

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి నుండి పసర మధ్యగల రోడ్డు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ఇసుక లారీలు నిత్యం రవాణా కావడంతో హైవే రోడ్డుపై గుంతలు పడి అస్తవ్యస్తంగా మారింది. తాడ్వాయికి ఏడు కిలోమీటర్ల దూరంలో జలగలంచ వాగుపై రోడ్డు వరద తాకిడికి కొట్టుకుపోయింది. గత నెలలోనే మరమ్మత్తులు చేపట్టారు. దీనికి సమీపంలో గల మొండ్యాలతోగు వద్ద రోడ్డంతా గుంతలు పడి కిలోమీటర్ వరకు అధ్వానంగా మారింది. రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు గుంతల్లో వర్షం నీరు నిలిచి ఇసుక లారీలు దిగబడ్డాయి.

# 13 కొత్త మండలాలకు ఫైనల్ గెజిట్

- గోరికొత్తపల్లికి మొండి చెయ్యి..
- ఎమ్మెల్యే గండ్ర హామీలు నీళ్ల పాలు..!
- తెరాస నాయకులకు సర్దిచెప్పేందుకే ముందస్తు కమిటీలు






2 లో..

**రేగొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

రాష్ట్రంలో 13 కొత్త మండలాల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఈఏడాది జూలై 23న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. స్థానిక ప్రజా అవసరాలను పరిశీలించి మరికొన్ని మండలాలు ఏర్పాటు చేయాలన్న కేసిఆర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా మండల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజుల క్రితం తుది నోటిఫికేషన్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు మొండి చెయ్యి చూపారు. రేగొండ మండలంలోని గోరికొత్తపల్లిని విస్మరించారు.

# చిల్లరకు కక్కుర్తి

2 లో..

- ఆసరా పింఛన్‌లో వృద్దులకు రూ.2016కు రూ.2వేలు
- దివ్యాంగులకు రూ.3016కు రూ3వేలు చెల్లింపు



**శాయంపేట, ప్రభాతవార్త:** ఆసరా.. ఈ పదంలోనే ఒక భరోసా అని అర్థమవుతుంది. వృద్ధాప్యంలో తమ సొంత అవసరాలకు ఎవరి మీదా ఆధారపడకుండా ఉండేందుకు వృద్ధులకు ఒక భరోసా ఈ ఆసరా పింఛన్ పథకం. ఉపాధిలేని దివ్యాంగులకు ఊతం ఈ పథకం. ఒంటరి మహిళలు, వితంతువులకు చేయూత ఈ ఆసరా పింఛన్.

# సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

## ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



8లో..

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:** గత నెల 25న ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్న నేపథ్యంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంతో పాటు కురవి గేటు

# హైవేరోడ్డు ...అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం రాత్రి ఇసుక లారీలు దిగబడి పసరా నుండి తాడ్వాయి మధ్యలో వాహనాలన్ని నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మిషన్‌ను పట్టుకుపోయి గుంతలు పడిన ప్రదేశాలలో మొరంను పోయించారు. దిగబడిన ఇసుక లారీని గుంతల నుండి తొలగించారు. అయినప్పటికి రోడ్డంతా దుర్భరంగా మారింది. రోడ్డు మీద నిలిచిన వర్షం నీరంతా అలాగే ఉండిపోయింది. తాడ్వాయికి చెందిన యువకుని మిషన్‌ల సహాయంతో సహాయ చర్యలు చేపట్టారు. రెండు రోజులుగా సేవలందించారు. ఈ సేవలను తాడ్వాయి తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రసాద్, ఎస్సై వెంకటేశ్వరరావు, పసరా సీ.ఐ శంకర్ అభినందించారు. ఇదిలా ఉండగా రోడ్డు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి. హన్మకొండనుండి మంగపేట వెళ్ళే వాహనాలు పసరా నుండి తాడ్వాయికు వెళ్ళకుండా నిలిపివేశారు. ప్రయాణికులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా ఈ నెల రోజుల క్రితం నుండి జలగలంచ వద్దనే రోడ్డు పాడవ్వడం ప్రయాణికులు ఇబ్బందులు పడడం తరుచూ జరుగుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు మాత్ర తూ .. తూ .. మంత్రంగా పనులు చేయించి చేతులు దులుపుకుంటున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి పెడితేనే రోడ్డు కష్టాలు తీరుతాయని, పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.నెలలో నాలుగు దఫాలుగా రోడ్డు పాడయితే ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. 48 గంటల వరకు సుమారు రెండు రోజుల పాటు రవాణా కష్టాలు తప్పడం లేదని అంటున్నారు.



# చిల్లరకు కక్కుర్తి

(మొదటి పేజీ తరువాయి..)

అలాంటి ఆసరా పథకం క్షేత్రస్థాయిలో దోపిడికి గురవుతుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారుల, అర్హుల భరోసాకై ప్రతినెలా వారి ఖాతాలో నికరమొత్తం జమచేస్తూనే ఉన్నప్పటికీ ఈ చెల్లింపులు జరిగే పోస్టాఫీసుల్లో తిరిగి ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు అందించే క్రమంలో కొందరు అవినీతిపరులు వృద్ధులు, దివ్యాంగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వృద్ధులకు లబ్ధి చెందే రూ.2016లకు గాను రూ.2వేలు, దివ్యాంగులకుచెల్లించే రూ.3016లకు గాను రూ.3వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. లబ్ధిదారులు ఎవరైనా ఇదేంటని ప్రశి ్నస్తే చిల్లర లేవని, కొన్నిచోట్ల రూ.2016లకు రూ.2వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. మరొకొన్నిచోట్ల చిల్ల రూ.4ఇస్తే రూ.2020 ఇస్తామని లేకపోతే ఇవ్వలేమని తేల్చి చెపుతున్నారు. కాగా, ఏ దిక్కులేని వారు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తిరిగి ప్రశ్నిస్తే తమకు వచ్చే పింఛన్ డబ్బులు కూడా ఎక్కడ రాకుండా పోతాయోననే భయంతోఎవరూ నోరు మెదపట్లేదు. ఒకరి దగ్గర రూ.16 చొప్పున శాయంపేట లోని 24గ్రామాల్లో ఒక్కొక్క గ్రామంలో మొత్తంలో వందలమంది పింఛన్ దారులసొమ్మును ఫింఛన్‌చెల్లించే వారు కాజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు ప్రైవేటు సంస్థల వారు కొన్ని మొబైల్ ఆప్‌ల ద్వారా కూడా గ్రామాల్లోని వెళ్లి పెన్షన్ చెల్లిస్తామని పించన్ దారుల ఇంటికి నేరుగా వెళ్లి మరీ అదే రూ.2వేలు చెల్లిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులకు ఆ సంస్థ వారు కమిషన్ ఇస్తున్నప్పటికీ వారు కూడా పింఛన్ దారులను మోసం చేస్తూనే ఉన్నారు. 2వేలు తీసుకోవడానికి అలవాటు పడిన పెన్షన్ దారులు ఇదే అసలు పింఛన్ నగదు అనుకునే భ్రమలో ఉన్నారు. ఇదిలా ఉంటే మరో కోణంలో ఇంకా నమ్మలేని నిజాలు ఉన్నాయి. కొందరువృద్ధులకు బయోమెట్రిక్ సమయంలో వేలిముద్ర పడని వాళ్లకు, పోస్టాఫీసు కార్యాలయం వరకురాలేని వృద్ధులకు, ప్రతీ గ్రామపంచాయతీ కార్యదర్శికి ఆ బాధ్యతను అప్పగించారు. ఐతే కొందరు పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ ఇచ్చే బీపీఎంలు కుమ్మక్కై చనిపోయిన వృద్ధుల పెన్షన్ డబ్బులను నొక్కేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. వచ్చేందే చాలు మహాదేవా అన్నట్లుగా అడిగితే ఇచ్చేవి కూడా రావేమో అనే భయంతో నోరు మెదపట్లేదు లబ్ధిదారులు. కొన్నివిషయాలు వెలుగులోకి వస్తే తప్ప నమ్మడానికి చాలా కష్టం. కావున అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టిఆరించి ఆసరా మీదనే ఆధారపడి జీవితాన్ని వెళ్లదీస్తున్న వృద్ధులకు, దివ్యాంగులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పూలను దేవుళ్లుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

### స్వరాష్ట్రంలో సగౌరవంగా బతుకమ్మ వేడుకలు

### ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



ప్రజలకు, ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నారన్నారు. దేవుళ్లను పూలతో పూజిస్తా, పూలనే దేవుళ్లగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని అన్నారు. ఆడబిడ్డల కనుల పండుగ, తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ పండుగ అని ఈ పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలన్నారు. స్వరాష్ట్రంలోసగౌరవంగా బతుకమ్మ వేడుకలు జరుగుతున్నాయని, తెలంగాణ, వరంగల్ తూర్పు ప్రజలకు ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు నన్నపునేని నరేందర్.

## జీఎస్ఆర్ ఆధ్వర్యంలో వీఆర్ఏలకు బియ్యం పంపిణీ



**ఎల్కతుర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గత 65 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏల దీక్షలో భాగంగా పండగ పూట ఇబ్బంది పడకుండా హుస్నాబాద్ నియోజకవర్గ వృక్ష ప్రసాద దాత జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి 26 మంది 25 కిలోల చొప్పున ఒక బస్తా ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌లే నాయకులు విష్ణుతో పాటు వీఆర్ఏలు జేఎస్ఆర్‌టీం చిరంజీవి కడారి అశోక్ కడారి సురేందర్ గడ్డం రాజ్‌కుమార్ అయితే మహేష్ వడ్లకొండ మహేష్ కోరే పున్నం చందర్ పాల్గొన్నారు.

## బల్దియాలో సోమవారం జరిగే ప్రజావాణి రద్దు

**పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థ అక్టోబర్ 3న సోమవారం బల్దియాలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి.ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు తెలిపారు. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని ప్రజలకు కమీషనర్ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని శంకరంతండా గ్రామంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎస్టీ రిజర్వేషన్లు పదిశాతం పెంచుతూ ప్రభుత్వం జీవో జారి చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల నాయకుడు భూక్య లింగం నాయక్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చే ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నేడు రిజర్వేషన్లు పెంచి గిరిజనుల పాలిట దేవుడయ్యారన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో ఎస్టీ కులాల వారంత సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇలాంటి రిజర్వేషన్లను వినియోగించుకొని అభివృద్ధిలో ముందుడాలన్నారు. గ్రామపార్టీ అధ్యక్షులు భూక్య బాను, మోహన్, దారావత్ రాము, లక్ష్మణ్, బానోతు శోభన్, భూక్య రాజన్న, అనిల్ పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

ఎస్టీ రిజర్వేషన్ 6 నుండి పదిశాతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచడాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో ముఖ్యమంత్రి కేసీఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి గుగులోతు సమ్మయ్య నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటతప్పని, మడమ తిప్పని మహానాయుడు కేసీఆర్ అని గతంలో ఎస్టీలకు రిజర్వేషన్ పెంచుతానని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ మాట నిలుపుకొని రిజర్వేషన్లు పెంచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల కమిటీ నాయకులు గుగులోతు గోల్యానాయక్, రామునాయక్, సురేందర్‌నాయక్, జాటోతు రావు, చేతన్, రాంబాబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రం చెన్నారావుపేటలో శ్రీరామ రైతు అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పర్శ కుమారస్వామి ప్రధాన కార్యదర్శిగా మండల మల్లయ్య, ఉపాధ్యక్షులుగా కుండె కుమారస్వామి, కోశాధికారిగా దొంతి సతీష్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా లక్క ఇంద్రయ్యలు ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా మంద రమేష్, బొనగాల రమేష్, ఎదురబోయిన వీరన్న, అడుప సత్తయ్య, చవ్వ సంపత్‌లు ఉన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో కంది కృష్ణారెడ్డి, మాదాసి కుమారసా ్వమి, బండి ఉపేందర్, వల్ల సదానందం పాల్గొన్నారు.

## తహశీల్దార్‌చే వీఆర్ఏలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**ఎల్కతుర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 26 మంది వీఆర్ఏలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ గత 65 రోజుల నుంచి దీక్ష చేస్తున్న క్రమంలో తినడానికి తిండి లేక అవస్థలోపాలు పడుతున్న క్రమంలో తహశీల్దార్ రవీందర్ రెడ్డి నిత్యావసర సరుకులను ఇచ్చి మమ్ములను ఆదుకున్నారని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్ రెడ్డి, జూనియర్‌అసిస్టెంట్ నెహ్రూ వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## 13 కొత్త మండలాలకు ఫైనల్ గెజిట్

(మొదటి పేజీ తరువాయి..)

గోరి కొత్తపల్లికి రెవెన్యూ గ్రామాలు ఉన్నప్పటికీ తిరుమలగిరి, రూపిరెడ్డిపల్లి గ్రామాల పంచాయతీలు పాలకులు, ప్రజలు గోరికొత్తపల్లి మండలంలో విలీనం చేస్తే ఆందోళన చేస్తామని గట్టిగా హెచ్చరించడంతో గోరి కొత్తపల్లి మండలం పెను సమస్యగా మారి మండలం కాలేకపోయింది. ఈవిషయంపై పిల్ల పుట్టక ముందే కుళ్ల కుట్టించినట్లుగా మండలం ఏర్పాడక ముందే రాజకీయ నాయకులకు సర్ది చెప్పడం కొరకు మండలంలోని తెరాస కమిటీలు వేయడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు ముక్కు మీద వేలు వేసుకొని గండ్ర ఇచ్చిన హామీలు నీళ్ల పాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి స్పందన లేకుండానే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంటకరమణా రెడ్డి హామీలు గోరికొత్తపల్లి మండలంగా ప్రజలకు హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలకు హామీలు ఇస్తే ఖచ్చితమైనటువంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పులిగిల్లలో గాంధీ జయంతి ఉత్సవాలు

### బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని పలిగిల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ పాలకుర్తి సదానందం ఆద్వర ్యంలో గాందీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.అలాగే గ్రామంలో గ్రామ ప్రజలు సీజనల్ వ్యాదులు ప్రభలకుండా దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.ఎప్పటికపుడు గ్రామంలో స్వచ్ఛత ఉండడానికి పారిశుద్య నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు.బతుకమ్మ పండగ సందర్భంగా గ్రామంలో బతుకమ్మ వేడుకలు జరుపుకోవడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.



# ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో జయంతి వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏరియాకు చెందిన పలు యూనియన్‌లకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఐఎన్‌టియుసిలో చేరినట్లు జోగ బుచ్చయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొనగంటి క్రిష్ణ, చిరుత లక్ష్మినారాయణ, సంది జనార్ధన్, కిరన్‌కుమార్, గట్టు రాజు, కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-చిట్యాల జెడ్పీటీసీ గొర్రె సాగర్**

**-సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఆకుల రవీందర్**

**-హాజరయిన ఎంపిపి, జెడ్పీటీసీ**

చిట్యాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. చిట్యాల గ్రామ పంచాయతీలో తాత్కలిక సర్పంచ్‌గా ఆకుల రవీందర్ ఆదివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ఎంపిపి, జెడ్పీటీసీ, వార్డు సభ్యులు హాజరయ్యారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ శాంతియుత పోరాటం, ఆహింసా మారగనంలో స్వాతంత్ర్యాన్ని సాధించారని గుర్తు చేశారు. ఎంపిటీసీ కటుకూరి పద్మ, చెక్ పవర్ సభ్యుడు జెట్టి కుమార్, కో-ఆప్షన్ సభ్యులు రాజ్ మొహమ్మద్, వార్డు సభ్యులు లాండే శివాజీ, గుర్రం కమల, జ్యోతి, కందుల రమ, పులి రజిత, సరిగొమ్ముల లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, స్థానిక నాయకులు పాండ్రాల వీరస్వామి, బుర్ర శ్రీధర్, అల్లం రవీందర్, పెరుమాండ్ల రవీందర్, రమణాచారి, దామెర రాజు, మాసు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ, లాల్ బహూదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు

**-పూలమాల వేసి పుష్పాంజలి ఘటించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే**

పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మగాంధీ, భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహూదూర్ శాస్త్రీజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి లాల్ బహూదూర్ శాస్త్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో అహింసాయుత మార్గాన్ని అనుసరించి పోరాడి మనకు స్వాతంత్ర ప్రసాదించిన మమానీయులని మహాత్మా గాంధీ సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిచెప్పిన మహాత్ముడి గాంధీజీ అని ఆయన కలలుకన్న భారతదేశ అభివృద్ధిలో మనమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శాస్త్రీ నిఫుణులను కోరిన మహానీయుడు ప్రసిద్ధ హరిత విప్లవానికి నాంది అయిందని 1965 భారత్ పాకిస్థాన్ యుద్ధం సందర్భంగా ఆయన ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలు, సంకల్పం దీక్షా దక్షతను ఎంత చెప్పుకున్నా తక్కువేఅని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు గుండేటి నరేందర్ ఓని స్వర్ణలత భాస్కర్ దిడ్డి కుమారస్వామి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు గోరంట్ల మనోహర్, ముఖ్యనాయకులు సోను బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం అనుసరణీయం

**-కాటారం సర్పంచ్ తోట రాధమ్మ**

**-కాటారంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త




గాంధీ మార్గం అనుసరణీయమని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో కాటారం సర్పంచ్ తోట రాధమ్మ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనతంరం వారు మాట్లాడుతూ..గాంధీ అహింస మార్గమే దిక్సూచని అన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వార్డు సభ్యులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, కొట్టె శ్రీహరి, గంట శ్రావణ్, బొడ్డు అశోక్, శ్రీజ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ సీనియర్ నాయకులు చిర్ర నర్సయ్య మృతి

ధర్మసాగర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని దేవునూరు గ్రామానికి చెందిన కామ్రేడ్ చిర్ర నర్సయ్య (86) అనారోగ్యంతో ఇంటి వద్ద ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. సీపీఐ ధర్మసాగర్ మండల కార్యదర్శి బట్టుమల్లయ్య చిర్ర నర్సయ్య మృతదేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం బట్టు మల్లయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు ఆశయ సాధనకోసం భూర్జువా పార్టీలకు పోకుండా పేదల కష్టాలపై అనేక పోరాటాల్లో పాల్గొన్న వ్యక్తిని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం ప్రజల పక్షాన ఉద్యమాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. వీరి మరణం పార్టీకి తీరని లోటని, వారి ఆశయ సాధనకోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత రవి పాల్గొన్నారు.

# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

ఖిలావరంగల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త



పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని సమాజానికి సేవలు అందిస్తూ విద్యార్థులు నైపుణ్యతా ప్రమాణాలు పెంచుకోవాలని గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజక ర్గంలోని శివానగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన పద్మశాలి ప్రతిభా పురస్కార్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి, ప్రభాకర్ దంపతులు, పద్మశాలి ముద్దుబిడ్డ శామంతుల శ్రీనివాస్ పాల్గొని పోపా పద్మశాలి ప్రొఫెషనల్, అఫీషియల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి ప్రతిభా పురస్కారాలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ పురస్కారాలు ఎస్సెస్సీ లో 10/10 జీపీఏ 40 మందికి, ఇంటర్‌లో 40 మందికి, నీట్‌లో 15, అడ్వాన్స్ జేఈఈలో పదిమందికి మెయిన్స్‌లో పదిమందికి ఎంసెట్ ఇంజనీరింగ్ 15 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించడంతో పాటు 18 మందికి ఉత్తమ ఉపాధ్యాయులకు మేయర్ దంపతులు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కామేశ్వర్ శ్రీనివాస్, విద్యావిభాగం అధ్యక్షులు కార్యదర్శులు ప్రొఫెసర్ వంగరి సత్యనారాయణ, చందర్ బాబు, ప్రొఫెసర్ దామోదర్ వెంకటరమణ, సాయిబాబా బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్ధన్ మాటేటి అశోక్ సంతోష్ వేముల సదానందం పద్మశాలి సంఘం నాయకులు వడ్నాల నరేందర్, డీఎస్ మూర్తి కుసుమ సతీష్ డైరీ శ్యాంసుందర్ ఎమ్మార్వో కుసుమ సత్యనారాయణ, డాక్టర్ వైద్యం గౌతం, డాక్టర్ హరీష్ గోసికొండ రాజ గోవింద ధర్మపురి పట్నాల సత్యనారాయణ కందగడ్ల రాకేష్ సదానందం,రమేష్, మెరుగు సుభాష్, చెన్నూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# గుడుంబా తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

వెంకటాపురం(నూగూరు)అక్టోబర్02,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆలుబాక సమీపంలో పోలీసులు ఆదివారం నాడు వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా గుడుంబా తరిలిస్తన్న వ్యక్తులు పట్టుబడ్డారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తనీఖీల సమయంలో చర్ల వైపునుండి మోటర్‌సైకిల్‌పై వస్తున్న వ్యక్తులను అపి తనీఖీ చేయగా వారివద్ద ఉన్న సంచుల్లో సూమారు 120లీటర్ల గుడుంబా పట్టుబడినట్లు తెలిపారు నలుగురి ఆదీనంలోకి తీసుకోవడంతోపాటు వారి వద్ద ఉన్న గుడుంబా మరియు రెండు మోటర్‌సైకిల్‌లను సీజ్ చేసి తదుపరి దర్యాప్తు కోసం ఎక్సైజ్ అధికారులకు అప్పగించడం జరిగింది అని తెలిపారు ఈతనీఖీల్లో ఎస్సై తిరుపతి,సిబ్బంది మల్లయ్య,లక్ష్మణ్,మధు, తదితరులు పాల్గోన్నారు.

# ఓవర్ బ్రిడ్జిపై వాహనదారులకు తప్పిన ప్రమాదం

**- వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలు**

మహబూబాబాద్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:



గత కొద్ది రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని పాత బజారు, కొత్త బజారు కలిపే రైల్వే అండర్ బ్రిడ్జి మరమ్మత్తుల కారణంగా దానితో పాటు కేసముద్రం రూటు వెళ్లే రైల్వే గేటు వివిధ రైళ్లు రాకపోకల కారణంగా గేటు పడడం వలన గంటల కొద్దీ వాహనదారులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే అధికారులు రైల్వే అండర్ బ్రిడ్జి మరమ్మత్తులు జరుగుతున్నాయని సుమారు వారం రోజుల పాటు ట్రాఫిక్ అంతరాయం ఉంటుందని చెప్పడంతో వాహనదారులు రెండు ప్రాంతాలకు వెళ్లాలంటే రైల్వే గేటు లేక కురవి గేటు సమీపంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపైకి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే ఆదివారం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై అధికారులు మరమ్మత్తులు చేస్తున్న క్రమంలో వాహనానికి సంబంధించిన ట్యాంకర్ల డీజిల్ బ్రిడ్జిపై పోవడంతో వాహనదారులు రాకపోకల సమయంలో అదుపు తప్పి అనేక వాహనాలు ఢీకొనడంతో పాటు ట్రాఫిక్ జామ్ ఒకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన జరిగింది. దీంతో వాహనదారులకు బ్రిడ్జిపై పెను ప్రమాదం తప్పింది.

# ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు గాంధీ

**-ధర్మసాగర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**

**-గుఱ్ఱపు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

ధర్మసాగర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మగాంధీ 153వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుఱ్ఱపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గుఱ్ఱపు ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రొండి రాజు, జాలిగపు వనమాల, పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, నాయకులు ఉమ ఠాకూర్, జాలిగపు దుర్గయ్య, కొలిపాక గణేష్, నక్క హరిబాబు, గంగారపు శ్యాం, యామిని తదితరులు పాల్గొన్నారు.




# పూలకు.. వీడ్కోలు..

## ఆనందంగా తొమ్మిది రోజులు

## -నేడు సద్దుల బతుకమ్మ వేడుకలు

పరకాల- ప్రభాతవార్త:

పూలనే దైవంగా కొలిచే గొప్ప సంస్కృతి ఉన్న తెలంగాణ పండుగ బతుకమ్మ... రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బతుకమ్మ పండుగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. సంస్కృతి, సంప్రదాయాలకు ఇనుమడింపజేసేలా ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తోంది. ఉద్యోగాలు చేసే మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు వీలుగా విధుల నుంచి త్వరగా వెళ్లే వీలు కల్పిస్తోంది. విద్యార్థినీలు బతుకమ్మ ఆడుకునేందుకు విద్యాసంస్థలకు ఎంగిలిపూల బతుకమ్మ రోజు నుంచే సెలవులు ప్రకటిస్తోంది. దీంతో చిన్నా పెద్ద అంతా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకుంటారు. పండుగకు మరింత వన్నె తెచ్చేలా ఏటా రచయితలు, గాయకులు విడుదల చేస్తున్న బతుకమ్మ ప్రత్యేక పాటలు అందరిలో ఉత్సాహం నింపుతున్నాయి. పల్లె, పట్టణంలో పది రోజులు ఏఇంట చూసినా ఆడపడుచుల సందడే. ఉమ్మడిగా బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మలను పేర్చడంలోనూ వైవిధ్యం, కొత్తదనం కోసం గౌరమ్మకు సొబాగులు అద్దుతున్నారు. యువజన సంఘాలు, తెలంగాణ జాగృతి, విద్యాసంస్థల యాజమాన్యాలు, వ్యాపార సంస్థలు కూడా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నాయి. తంగేడు. గునుగు, సీతమ్మ అల్లి, తామెర, బంతి, చామతి, టేకు, అడవి, తంగేడు తదితర రకాల పూలతో అలంకరస్తారు. సాయంత్రం బతుకమ్మలను కూడళ్ల వద్దకు తీసుకొచ్చి ఆడి, పాడుతూ దాండియా, కోలాటంతో ఆకట్టుకుంటారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో బతుకమ్మలను తీర్చిదిద్దడంలో యువతులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు.

### సంతోషంగా గడిపే రోజులు...

బతుమక్మ పండుగ వచ్చిందంటే తొమ్మిది రోజులు పల్లెలు పట్టణాలు అంతా సందడే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ వేడుకలు ఊపందుకున్నాయి. అందరు పోటీలు కూడా నిర్వహిస్తు డడంతో బతుకమ్మ పేర్చడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. అక్కాచెల్లెళ్లతో పాటు స్నేహితులంతా కలిసి బతుకమ్మను పేరుస్తారు. మళ్లీ పండుగ వచ్చేయ వరకు ఇవే జ్ఞాపకాలు ఉంటాయి.

### నేడు సద్దుల బతుకమ్మ...

తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ పండుగ వాతావరణంలో సోమవారం నాడు సద్దుల బతుకమ్మ ఘనంగా నిర్వహిస్తారు. పరకాలలో సోమవారం నాడు సద్దుల బతుకమ్మను పేర్చొ గౌరమ్మకు పూజలు నిర్వహిస్తారు. విభిన్నంగా బతుకమ్మలను పూలతో పేర్చి అలంకరిస్తారు. అనంతరం సాయంత్రం పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో, గ్రామాల్లో బతుకమ్మ ఆటలు జోరుగా సాగుతాయి. తర్వాత బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు. అక్కడే ప్రసాదాలను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు, ఉత్సాహంగా పాల్గొంటారు.

## గాంధీజీ బాటలో కేసిఆర్ తెలంగాణ ఉద్యమం

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



పరకాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త

తన జీవితాన్ని దేశం కోసం త్యాగం చేసిన మహాత్మగాంధీజి బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఆయన చూపిన మార్గం నేటికి అనుసరణీయమని అన్నారు. గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం రావాలని సీఎం కేసిఆర్ ఆలోచిస్తున్నారని బిక్షపతి తెలిపారు. గాంధీజి 153వ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్దతిలో స్వాతంత్ర్యం తేవడానికి మిగతా దేశాలకు గాంధీ మార్గదర్శకులు అయ్యారని తెలిపారు. గాంధీజీ పోరాటం వల్లనే ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని చెప్పారు. సీఎం కేసిఆర్ కూడా 14 సంవత్సరాలు అహింసాయుత పోరాటం చేసి తెలంగాణ సాధించారని స్పష్టం చేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామ సవ ఆరజ్యం రావాలని కేసిఆర్ ఆలోచిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస



సమన్వయ కమిటీ సబ్యులు చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, పావుశెట్టి వెంకన్న, మున్సిపల్ చైర్మన్, వైస్ సోదా అనిత రామక్రిష్ణ, రేగూరి చైర్మన్ విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ చైర్మన్ నల్లెళ్ల లింగమూర్తి, కౌన్సిలర్లు మడకొండ సంతప్‌కుమార్, ఒంటేరు సారయ్య, దామెర మొగిళి, నల్లెళ్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య, రమేష్, మార్క ఉమాదేవి రగుపతి, ఏకురాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి



పర్వతగిరి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గాంధీ జయంతి సందర్భంగా మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా జాక్ కో కన్వీనర్ దాసరి రాజు డిమాండ్ చేశారు. గత 70 రోజులుగా వీఆర్ఏలు సమ్మె కొనసాగిస్తున్న ప్రభుత్వం నుండి ఏమాత్రం స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. వెంటనే పేస్కేలు అమలు చేయాలన్నారు.

## కుల నిర్మూలన కోసం కృషి చేయాలి



పర్వతగిరి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఆత్మగౌరవం సమానత్వం కులనిర్మూలనకై పోరాడిదామని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దయాకర్ అన్నారు. కేవిపిఎస్ 24 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు నివాళ్లర్పించారు. కేవిపిఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమనత్వం కుల నిర్మూలన లక్ష్య సాదన కోసం ఏర్పడిందని అన్నారు. కేవిపిఎస్ ఏర్పడిన నాటి నుండి అనేక సమర సుశీల ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్ సబ్‌ప్లాన్ చట్టం కులాంతర వివాహితులకు 2.50లక్షల ప్రోత్సాహం పెంచుతూ జీవో 12 మరియు దళితులకు 2 ఎకరాల స్మశాన వాటిక స్థలం కోసం జీవో 1235, దళితులకు 101 వంద యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని జీవో నెంబర్ 342, ఏస్ఎమ్‌హెచ్ కాలేజీ హాస్టల్ విద్యార్థులకు 500 పాకెట్ మనీ వంటి అనేక విజయాలను కేవిపిఎస్ సాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యకుబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి



పర్వతగిరి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

పర్వతగిరి పెద్ద చెరువు రిజర్వాయర్ పనులలో జరుగుతన్న నాణ్యతలోపం, అవినీతిపై ఆఫీసర్లు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ సంబందిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే రిజర్వాయర్ పనుల్లో నాణ్యత లోపం జరుగుతుందని పనులను సబ్‌కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల వాళ్ల ఇష్టారాజ్యాంగా పనులు నిర్వహిస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సంబందిత ఆఫీసర్లకు చెప్పిన పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని పనులు నాణ్యతతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

## బతుకమ్మకు పువ్వులు కరువాయే...!

### - కనుమరుగైన తంగేడు, గునుగుపూలు



పరకాల- ప్రభాతవార్త:

మహిళల మానసిక సౌందర్యానికి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ పండుగ వేళ పూల కరవు కాస్తా ఆందోళన కలిగిస్తోంది. ప్రతియేటా అశ్వయుజమాసంలో దసరా పండుగకు ముందు పల్లెల్లో ఘనంగా జరుపుకునే అరుదైన పండుగ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రీతిపాత్రమైన పండుగ ఇది. తమ ఇష్టదైవైన గౌరవిదేవిని పూలతో కొలిచి గంగమ్మ తల్లికి హారతిచ్చి నేపథ్యంలో సమర్పించే కమనీయమైన వేడుక ఇది. ప్రతియేటా వర్షాకాలం ఆరంభం సమర్పించే కమనీయమైన వేడుక ఇది. ప్రతియేటా వర్షాకాల ఆరంభం నుంచి సకాలంలో వర్షాలు కురిస్తే ఈ పండుగ నాటికి చేను చెల్కల వెంట గునును,



తంగేడు. బంతి చామంతి పూలు విరివిగా పూస్తుంటాయి. పండుగకు వారం రోజుల ముందు నుంచే మహిళలు, యువతులు ఈ పూలను సేకరించే పనిలో నిమగ్నమవుతుంటారు. పండుగ రోజు గ్రామ కూడలి వద్దకు బతుకమ్మలను చేర్చి వాటి చుట్టూ చేరి జానపదులు పాడుతూ ఆటపాలతో ఎంతో ఆనందంగా గడుపుతారు. అనంతరం గ్రామ శివార్లలో గల చెరువులు, కుంటల వద్దకు చేర్చి గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మలను నీటిలో వదలడం ఆనవాయితీ. ఈ పండుగతో పల్లెలన్నీ కొత్త శోభను సంతరించుకుంటాయి. అంతటి ప్రాశస్త్యం కలిగిన ఈ పండుగ వేళ పల్లెల్లో కొన్ని రకాల పూలు కన్పించకపోవడం కొంత కలవరపాటుకు గురిచేస్తోంది. వాతావరణ మార్పులతో తంగేడు చెట్లను ఓ రకం చీడపీడలు ఆశించడంతో ఈ సంవత్సరం ఆ చెట్లకు ఆకులు సైతం లేకుండా రాలిపోయాయని రైతులు చెబుతున్నారు. దీంతో పాలు సైతం పూయలేదని వారంటున్నారు. ఇక ఈ సమయానికి వ్యవసాయ పొలాల్లో విరివిగా కన్పించే ఇతర పువ్వు సైతం అంతగా కన్పించకపోవడం గమనార్హం. అలాగే గునుగుపూలు, చామంతి, మంతిపూలు, సైతం ఆశించిన స్థాయిలో పూయకపోవడంతో మహిళల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## గిరిజనులకు పెంచినట్లే దళితులకు రిజర్వేషన్లు పెంచాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పెంచినట్లే దళితులకు రిజర్వేషన్లు పెంచాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చంచు రాజేందర్, జాతీయ మాలమహానాడు గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హన్మకొండలో వారు మాట్లాడుతూ గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు పది శాతం రిజర్వేషన్లు పెంచడం పట్ల రాజేందర్, రాంచందర్, హర్షం ప్రకటించారు. తెలంగాణలో పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని, గిరిజనులు దశల వారిగా ఐక్యంగా చేసిన పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి రిజర్వేషన్లు పెంచిందని గుర్తు చేశారు. దళజతుల జనాభా రాష్ట్రంలో 19 శాతం నుండి మరో 4 శాతం కలిపి 19 శాతంకు పెంచాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంపు కోసం దళితులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దళితబంధు పథకాన్ని చిత్తశుద్ధిలో అమలు జరపి, సామాజిక ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇందారపు శివ కుమార్

*మల్హర్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త*



యూత్ కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు శివ కుమార్‌ను జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్ ఆదివారం నియమించారు. కాగా మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్‌కు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డికి, ఎంపిపి చింతలపల్లి మల్హార్ రావు, జెడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో తన శాయశక్తుల కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో మల్హార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, నాయకులు కేసారపు చంద్రయ్య, ఇందారపు చంద్రయ్య, కుటం సదానందం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళులు

*భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

మహాత్మగాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని సుబాస్‌కాలనీలో గల విగ్రహంకు కాంగ్రేస్ పార్టీ పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షుడు పసునూటి రాజేందర్, నాయకులు వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, కూనమల్ల రాజన్న, భువన సుందర్, బేతెల్లి మదుకర్‌రెడ్డి, బౌతు రాజేష్, పోనగంటి శ్రీనివాస్, బొడ్డు అశోక్, కాగితోజు రమణాచారి, కుడుదుల శంకర్, హుస్సేన్, రాజయ్య, సమ్మయ్య, గట్టురాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆద్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

*భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో మహాత్మగాంధీ 153వ జయంతి వేడుకలను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొచ్చేర్ల రవికుమార్, రాంచందర్, గాజే సాంబయ్య, నల్లబెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా టిపిసిసి ఓబీసీ కార్యవర్గ ఎన్నిక

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



హన్మకొండ జిల్లా టిపిసిసి ఓబీసీ కార్యవర్గాన్ని సోమవారం నియమించారు. డిపార్టుమెంట్ అద్యక్షుడు బొమ్మతి విక్రమ్ డిపార్టుమెంట్ చైర్మన్ అనుమతితో 32మందితో జిల్లా కార్యవర్తాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ డిపార్టుమెంట్ జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు హన్మకొండ నయింనగర్ నాయిని స్వగృహంలో హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెష్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి చేతుల మీదుగా నాఆయమకపు పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓబీసీలు అంత ఐక్యంగా ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీని ముందుండి నడిపించి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ఓబీసీలపై చిన్న చూపు చూస్తున్న ఈ ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు. రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు తమవంతు పాత్రను పోషించాలని అన్నారు.

## ఘనంగా ఏఎమ్మార్ 30వ వార్షికోత్సవ వేడుకలు

*మల్హర్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త*



ఏఎమ్మార్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 30వ వార్షికోత్సవ వేడుకలను మండలకేంద్రంలోని తాడిచర్ల ఓసిపి ఆవరణలో గల ఏఎమ్మార్ క్యాంపు కార్యాలయంలో కంపెనీ ఎండి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఓసిపిలో పనులు చేస్తున్న కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ఓసిపి ఆవరణలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈపూజ కార్యక్రమంలో వీటిసి మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ..ఏఎమ్మార్ సంస్థ 30సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యానికి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్థలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలను పాటిస్తూ సంస్థ పురోగతికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మైన్‌సేఫ్టీ అధికారి సురేష్ బాబు, ఛీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి వెంకట్, మెకానికల్ డిజిఎం కిషన్, సర్వే జిఎం సర్వోత్తం, హెచ్‌ఆర్‌డిజిఎం రవి కుమార్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం

*భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

గాంధీ మార్గం అనుసరణీయం అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గాంధీ అహింసా మార్గమే ప్రజలకు దిక్సూచి అని, యువత గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్‌పెక్టర్‌లు వాసుదేవరావు, జితేందర్‌రెడ్డి, సతీష్, సంతోష్, ఎస్ఐలు ధామస్‌రెడ్డి, సీసీ ఫసియోద్దిన్ పోలీస్‌లు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శం

*భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం చెల్పూర్‌లోని గాంధీ విగ్రహంకు అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరతో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్యం, అహింసా అనే ఆయుధంతో గాంధీ అనేక విజయాలను సాధించారని, వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు పయనించాలని సూచించారు.




## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

*మహాముత్తారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి, పోలారం గ్రామ పంచాయతీలలో ఆదివారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్‌లు దూలం మల్లయ్య గౌడ్, వేల్పుల సరిత-తిరుపతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా నిర్వహించిన గ్రామసభలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేయవలసిన పనుల గురించి చర్చించారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని తీర్మాణం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ నూతనంగా మంజూరు చేసిన ఆసరా ఫెన్షన్‌ల లబ్దిదారులకు డబ్బులను అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉపసర్పంచ్ దయ్యాల మీన, వార్డు సభ్యులు పెద్దల సువర్ణ, కొర్రళ్ల సమ్మయ్య, గద్రెపల్లి శ్రీనివాస్, పోస్టుమాస్టర్ గుంటి శేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఫెన్షన్ పత్రాల అందజేత

*మహాముత్తారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో ఇటీవల నూతనంగా మంజూరయిన ఫెన్షన్ ప్రతులను సర్పంచ్ వేల్పుల సరిత-తిరుపతి ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆసరా ఫెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

*కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త*




కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తినుబండరాలను పంపిణీ చేశారు. పేద వృద్ధులకు బట్టలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ..ప్రపంచానికి అహింసా, సత్యాగ్రమ సిద్ధాంతాలను అందించి, స్వాతంత్ర్యాన్ని సాధించిన మహత్మా గాంధీ భారతావనికి ఆదర్శప్రాయుడని అన్నారు. కావున అహింసా మార్గంలో దేశం మొత్తం నడవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, నాయకులు కలికోట శ్రీనివాస్, పవిత్రం శ్రీనివాస్, అనంతుల రమేష్ బాబు, దారం నగేష్ కుమార్, అల్లాడి చంద్రమౌళి, కముటాల రవీందర్, మద్ది మూర్తి, చిట్టూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**నర్సంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో 70వ రోజు నిరవదిక సమ్మె కొనసాగించారు. ఈ రోజు మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మా యొక్క సమస్యల పరిష్కారం కొరకు మహాత మ్రగాంధీ విగ్రహం వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే మహాత్మ గాంధీ విగ్రహం ముందు మౌనదీక్ష చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వీఆర్ఏ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కందికొండ అనిల్, ఉపేందర్, రాజు, అల్లె అనిల్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

గతంలో వీఆర్ఏలకు రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వీఆర్ఏల జేఏసీ చైర్మన్ శీలం రాజు అన్నారు. రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా వీఆర్ఏలు జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం న్యాయపరమైన వీఆర్ఏల డిమాండ్లు నెరవేర్చాలని గాంధీ చిత్రపటం వద్దం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి కో చైర్మన్ చాగంటి శివకోటి, కోరె శోభారాణి, జనరల్ సెక్రటరి రాజశేఖర్, స్రవంతి, రమేష్, సునిల్, శ్రీనివాస్, ఉన్నారు.

### దుగ్గొండిలో....

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అద్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, శ్రీనివాస్, కుమారస్వామి, గై.నాగరాజు, పైడయ్య, రమేష్, సుద్దపల్లి రాజు, సదానందం, మురళి పాల్గొన్నారు.

### నెక్కొండలో....

రాష్ట్ర వీఆర్ఏల జేఏసీ పిలుపు మేరకు మహాత్మగాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహం ముందు నల్ల రిబ్బెన్ మూతికి కట్టుకొని మౌన దీక్ష చేశారు. ఈ దీక్షకు వైఎస్ఆర్టీపీ వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్, కార్యదర్శి గిరగాని చంద్రమౌళిగౌడ్, భూక్యలాలునాయక్, భూక్య సురేందర్, జాటోతు అశోక్ పాల్గొన్నారు.

## దళితులపై దాడులను ప్రతిఘటించాలి




**నల్లబెల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

కులం పేరుతో దూషిస్తూ దళితులపై కొనసాగుతున్న కులోన్మాద దాడులను అన్ని వర్గాల ప్రజలు ప్రతిఘటించాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ ఖమ్మం వరంగల్ ఏరియా నాయకుడు ఆరెల్లి కృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో కులవివక్షత నిర్మూళన అనే కార్యక్రమంపై చంద్రన్న అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణమాట్లాడుతూ మహాత్మజ్యోతిరావుపేలే సత్యశోదక్ సమాజ్ 149వ ఆవిర్భావ దినిన్నా పురస్కరించుకొని ఈ సదస్సును నిర్వహిస్తున్నామని గతంలో కుల వివక్షత దాడులు కొనసాగుతున్న సమయంలో ప్రజలందరిని కులమతాలకు అతీతంగా ఒక్కటి చేసిన మహనీయులు జ్యోతిరావుపూలే దంపతులని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రతిఘటించాలని ఆయన అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మొగిళి ప్రతాప్‌రెడ్డి, కృష్ణ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు గుర్రం అజయ్, విక్రమ్, అశోక్, అరుణోదయ నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**నర్సంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

సత్యాగ్రహయే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, పట్టణంలోని ముఖ్య నాయకుల మున్సిపల్ చైర్ పర్సన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, పట్టణ పార్టీ, అన్ని అనుబంధ సంఘాలు, వార్డు అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు చెన్నారావుపేటలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి కంకాల సదయ్య, సర్పంచ్ భద్రునాయక్, ఎల్లాయిగూడెం ఎంపిటిసి రమాబాయి, రూపిక శ్రావణ్‌కుమార్, బానోతు రమేష్, భాస్కర్, హనుమానాయక్, బొంత సారయ్య, చిట్టె లింగయ్య, మేకల నర్సయ్య తదితరులు ఉన్నారు.

### అమీనాబాద్‌లో....

అలాగే మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ లింగస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ ఉపాధ్యక్షులు మేడి సతీష్, మాజీ సర్పంచ్ వడ్డెబాలరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

మండలంలోని అన్ని గ్రామాలలో జాతిపిత మహాత్మగాంధీ 153వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, ఎంపిడివో ఎన్.విజయ్‌కుమార్‌లు బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆర్యవైశ్య సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో గాంధీజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ప్రయాణికులకు, వృద్దులకు, బ్రెడ్, పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా కార్యాలయాల సిబ్బంది. ఆర్యవైశ్య సంఘం జిల్లా మహాసభ అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా, పురం భద్రీనాద్‌గుప్తా, గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, గంగిశెట్టి నాగభూషన్, నీల శ్రీనివాస్, శివప్రసాద్, నాగరాజు, మనోహర్, రవి, కిరణ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.

### దుగ్గొండిలో...

మహాత్మగాంధీ జాతిపత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మగాంధీ జాతిపిత జయంతి వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీ భారత దేశం స్వాతంత్ర్యం కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎంపిటిసి మోర్తాల రాజు, సూపరిండెట్ రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ వీరన్ననాయక్, కూచయ్య, అనిల్, వంశీ పాల్గొన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ రాజు పాల్గొన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడెల్లి రజిత, ఉమేష్‌రెడ్డి, ఎంపిటిసి పిండికుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, కారోబార్ సంకెళ్లస్వామి, ఫల్ల అసిస్టెంట్ సుమలతలు పాల్గొన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదురకోల శారధకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సంతోష్‌కుమార్, శ్రీనివాస్, సుదర్శన్ పాల్గొన్నారు.

### నెక్కొండలో....

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నెక్కొండ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారతజాతిపిత, అహింసావాది స్వర్గీయ మహాత్మగాంధీ 153వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ సొటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు బక్కి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు మారుపేరు టిఆర్ఎస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నల్లబెల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మామిండ్లవీరయ్యపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొన్నాల రవీందర్‌తో పాటు మరో రెండు కుటుంబాలు స్థానిక సర్పంచ్ ఊరటి అమరేందర్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ సంక్షేమ పథకాలను గమణించిన ప్రజలు టిఆర్ఎస్ పార్టీని, ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని దీని కోసమే వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. పార్టీ మండల కన్వీనర్ ఉడ్గుల ప్రవీణ్‌గౌడ్, కూసరాజు, మోహన్‌రెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవిగా దుర్గామాత

**దుగ్గొండి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం దుర్గామాత సరస్వతి దేవిగా అలంకరణతో దర్శనం ఇచ్చారు. సాయంత్రం భక్తులు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత సరస్వతిదేవిగా అలంకరణతో దర్శనమిచ్చారు. అనంతరం గనంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు, రాము, మణికంఠ, సందీప్, కొలిపాక విక్రమ్, పోలోజు అక్షిత్, తొగరు ఫణీంద్ర, రావుల నటరాజన్, అలువాల పవన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అనుబంధ కమిటీ నియామకం



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ మండల కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం నియామకపు పత్రాలు అందించారు. నెక్కొండ బ్లాక్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఎంపిటిసి సభ్యురాలు భూక్య రమాబాయి, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే. కయాజ్, ఉపాధ్యక్షులుగా రహెమాన్, కార్యదర్శిగా అసురుద్దిన్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడుగా రవీందర్, వస్త్రం బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా లావుడ్య తిరుపతి, కార్యదర్శిగా బోడ రవీందర్, సహాయ కార్యదర్శిగా గుగులోతు బాలు కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షునిగా పురం మల్లయ్య, బొల్లెపెల్లి మల్లస్వామి, నియమితులయ్యారు. అధ్యక్షులు భూక్యా గోపాల్ పాల్గొన్నారు.

# జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా బ్రతుకమ్మ ఉత్సవాలు

**సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి**

**వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్.కె తాజొద్దీన్**

*వెంకటాపూర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజొద్దీన్ అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేటలో తెలంగాణ జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము ఆధ్వర్యంలో స్థానిక అమరావతి స్కూల్ ఆవరణలో శనివారం రాత్రి బ్రతుకమ్మ ఉత్సవాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్‌లు, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్‌లు హాజరైన ఈ సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలు బ్రతుకమ్మ, దసరా పండుగలను ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రకృతిలో లభించే అన్ని రకాల పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి దైవంగా కొలిచే గొప్ప సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో ఉందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక మన బ్రతుకమ్మ పండుగని ఎస్సై తెలిపారు. టిఆర్ఎస్ మండల నాయకులు అంతగిరి రాజయ్య, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. పల్లె సంస్కృతి, బతుకమ్మ విశిష్టత ప్రపంచ దేశాలకు విస్తరించడానికి తెలంగాణ జాగృతి కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు దసరా పండుగని శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. ఆకర్షణీయంగా బతుకమ్మ పేర్చిన వారికి బహుమతులను అందించారు. మొదటి బహుమతి వంగ రజిత, రెండవ బహుమతి కొలకాని సారక్క, మూడవ బహుమతి పబ్బ రమాదేవి, బతుకమ్మ విశిష్టతను పాట రూపంలో పాడిన వారికి మొదటి బహుమతి దర్గం సౌజన్య, రెండవ బహుమతి గంప భాగ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి విద్యాలయం ప్రిన్సిపాల్ వీరగాని రాజయ్య, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, జాగృతి నాయకులు చెన్న ప్రశాంత్, మాజీ ఉపసర్పంచ్ అల్లం కుమారస్వామి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, పెరుమాండ్ల పున్నం, వీరగాని ఆనందం, గంధం లక్ష్మణ్, నక్క శశి, పుబ్బ శివ, మూల గణేష్, శ్రీనాథ్, గ్రామంలోని మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా లింగారెడ్డి

**డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చాప బాబుదొర**

**ములుగు జిల్లా కమిటీ హర్షం**

*ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కు చెందిన టి. లింగారెడ్డిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ములుగు జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చాప బాబుదొరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గన్‌రెడ్డి ఆదిరెడ్డి, టి.రేగ నరేంద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, సుధారాణి, సుధాకర్, శ్రీనివాస్, దయాసాగర్, నాగభూషణం, రఘుశర్మ, లక్ష్మయ్య, ఫిరోజ్‌లు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గన్‌రెడ్డి ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రేగ నరేంద్ర కుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలోకి కూరుకుపోయిందని, బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయింపు ప్రతి సంవత్సరం తగ్గుతున్నదని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 12 శాతం ఉన్న బడ్జెట్ నేడు 6.3 శాతానికి తగ్గించబడిందని, పర్యవేక్షక పోస్టులు గత 17 సంవత్సరాలుగా నింపని కారణంగా పోస్టులన్నీ ఖాళీగా ఉండి పర్యవేక్షణ లోపించిందని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించి 2020, 2021 లో అసెంబ్లీ లో ప్రకటన చేసి ఇచ్చిన హామీ నేటికి అమలుకాలేదన్నారు. దీనితో అనేక మంది ఉపాధ్యాయులు సర్వీస్ లో ఒక్క ప్రమోషన్ కూడా పొందకుండానే పదవీ విరమణ పొందారని వారు ఆవేదన చెందారు. విద్యారంగం మొత్తం ప్రభుత్వ విద్యారంగం సంక్షోభం కారణంగా బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల బిడ్డలకు విద్య అందకుండా పోతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగంపై సమీక్ష చేసి ఉపాధ్యాయ సంఘాలతో, మేధావులతో చర్చించి ప్రభుత్వ విద్యారంగం పటిష్టతకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సర్వీస్ వర్కర్లు నియమించకపోవడం, విద్యారంగంలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లకు వెంటనే షెడ్యూల్ విడుదల చేయాలని, 317 జీ.ఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పాఠశాలలకు నిర్వహణ గ్రాంటు విడుదల చేయాలని, కేజీబివి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారన్నారు. అదే విధంగా గురుకుల పాఠశాలల విద్యార్థులకు అందించే మెనూను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంగా





## ములుగు వార్త

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్స్ పంపిణీ

*ఏటూరు నాగారం, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బచ్చు సతీష్ కుమార్, కార్యదర్శి గంజి రమేష్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు బొల్సాని గౌరీ శంకర్, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు బచ్చు సత్యనారాయణ, గంజి స్వామి, వెలగందుల మాధవ్, పెద్ది రాజు, గంజి సాంబశివరావు, డా. అనీల్ కుమార్, వైద్య సిబ్బంది భాస్కర్, కోటి తదిరులు పాల్గొన్నారు.

**అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన నేత బాపూజీ :** పీఓ అకింత్

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆదివారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింసా సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిన నేత బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీడీ పోచం, ఏవో దామోదర్ స్వామి, ఎస్‌వో రాజ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, సంతోష్, రమణ, భారతి, నర్సింగ్, అబిద్‌ఖాన్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.







# అంబురాన్నంటిన బతుకమ్మ సంబురాలు ....!!

**-కాకతీయులు నిర్మించిన పెద్దచెరువులో నిమజ్జనం**

**-నేడు అంగరంగవైభవంగా సద్దుల బతుకమ్మ**

**-ఆడపడుచుల ఆటపాటలకు సెలవు**

**-10 గ్రామాల నుండి బతుకమ్మలతో తరలిరానున్న ఆడపడుచులు**

**-ఇండ్లనుండి బతుకమ్మలను ఎత్తుకుని డప్పుచెప్పులతో పెద్దచెరువు వద్దకు**

**-పోలీసు బందోబస్తు , అధికారులపటిష్ట చర్యలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు ఇష్టమైన పండుగల్లో బతుకమ్మ ఆడంబరాలు నేడు సోమవారం ముగియనున్నాయి. ఏజెన్సీ తాడ్వాయి మండలంలో 18 గ్రామపంచాయతీల పరిధిలో 70 గ్రామాలలో ఆడపడుచులు ఆటపాటలతో 9 రోజుల పాటు బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామగ్రామాన విద్యుత్ వెలుగులు విరజిమ్మే క్రమంలో బతుకమ్మ ఆటలను ఆడారు. 9 రోజుల పాటు ఆడిన బతుకమ్మలు అంగరంగవైభవంగా జరిగాయి. గ్రామంలోని ఆడపడుచులంతా నూతన వస్త్రాలను ధరించి తలపై బతుకమ్మలను ఎత్తుకుని, బతుకమ్మ గద్దె వరకు చేరుకుని సాయంత్రం 6 గంటల నుండి 11 గంటల వరకు డప్పు చప్పులతో బతుకమ్మ ఆటపాటలతో ఆడంబరాలను నిర్వహించారు. సోమవారం రోజున గంగారం పెద్దచెరువు వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మధుచందర్, ఫీల్డ్అసిస్టెంట్ సూరబాక ముసలయ్య పనులను పర్యవేక్షించారు. బతుకమ్మ నిమజ్జనం కోసం పెద్ద చెరువు వద్ద ట్రాక్టర్‌లతో భూమి చదును పనులను చేయించారు. గ్రామపంచాయతీ కూలీలు పారిశుధ్య పనులను చేశారు. అంతేకాకుండా బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన ఆటస్థలంలో విద్యుత్‌లైట్లను విద్యుత్ అధికారులతో చేపట్టారు. ఎటు రెండు వందల మీటర్ల దూరంలో వెడల్పు గల వైశాల్యంలో బతుకమ్మ నిమజ్జనానికి ఆదివారం రోజున ఏర్పాట్లు చేయించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పనులు చేపట్టాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు. అంతేకాకుండా ఆ పనులను పర్యవేక్షించారు. దీంతో కాటాపురం ఏరియాలోని గంగారం, దర్శనాపురం, తంబాపురం, దామరవాయి, భూపతిపురం, అన్నారం, నర్సాపురం, జగ్గారం, ఐలాపురం, ఇంకా తదితర గ్రామాల నుండి వేలాదిగా మహిళలు, బతుకమ్మలను తలపై పెట్టుకుని డప్పుచప్పులతో రానున్నారు. ఈ గ్రామాల నుండి జిల్లా ప్రతినిధులు, మాజీ జడ్పీటీసీలు, మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లు, గ్రామానికి చెందిన ఉద్యోగులు, హైద్రాబాద్, వరంగల్, భద్రాచలం, కొత్తగూడెం, ఇతర జిల్లాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలుఅయిన ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒడిస్సా, కర్ణాటక, డిల్లీ, అమెరికాలో ఉంటున్న ఎన్నారైలు బతుకమ్మ పండుగ నిమ్మజ్జనం కోసం కాటాపురం వాస్తవ్యులు తమ సొంత ఇండ్లకు చేరుకున్నారు. సోమవారం రోజున నిమజ్జనం కానున్న బతుకమ్మ పండుగకు పెద్ద చెరువు వద్ద అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు.





# మహాత్మగాంధీ సిద్దాంతాలు నేటి యువతకు అవసరం

## చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** మహాత్మగాంధీ సిద్దాంతాలు నేటి యువతకు అవసరమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హన్మకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం 90లక్షల నిధులతో పబ్లిక్ గార్డెన్‌లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు గాను భూమిపూజకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో అహింస ద్వారా, శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా సంవత్సరకాలం పాటు స్వచ్ఛంద సంస్థలు ఇతర సంఘాలను కలుపుకొని అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అన్నారు. మహాత్మగాంధీ సిద్దాంతాలు నేటి యువకు ఆదర్శమని, అహింసావాదిగా ప్రజల మనసులలో శాశ్వతంగా ఉన్నారని అన్నారు. మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా సత్యం, అహింసల యొక్క గొప్పతనం, ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. ఆయన సిదా ్ధంతాలను ఆదర్శంగా తీసుకొని, నేటి యువత ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అలాగే బి.ఆర్.అంబేద్కర్ పేరును సచివాలయానికి కొత్తగా నిర్మించే సచివలయాన్ని పెట్టాలని, అసెంబ్లీలో తీర్మాణం చేశామని, అలాగే కొత్తగా నిర్మించే పార్లమెంట్ భవనానికి కూడా బి.ఆర్.అంబేద్కర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికి శాంతియుతంగా ఉద్యమం చేసి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, శాసన మండలి సభ్యులు బండ ప్రకాష్, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు, వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి, వరంగల్ ఆర్డీవో మహేందర్, జీ.వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**గాంధీవిగ్రహానికి ఆవిష్కరణ....**

హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన ప్రభుత్వ చీఫ్ విఫ్ దాస్యం వినయ్‌భాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజు, ఎమ్మెల్యే బండ ప్రకాష్, కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు, జడ్పిటిసి సుధీర్‌కుమార్, నూతనంగా నిర్మాణం చేపట్టనున్న గాంధీ విగ్రహం పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వం.







# రక్తదానం సామాజిక బాధ్యత

## జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:** రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సబ్‌జైలులో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అంటేనే అహింస, పరమతసహణం, పరోపకార గుణం, సాటి మనిషిని గౌరవించడం వంటివని అందుకే ఈరోజును ఖైదీల సంక్షేమ దినోత్సవంగా కూడా జరుపుకుంటున్నారనా ్నరు. జైలు అంటే శిక్ష కాదని, పరివర్తనా నిలయమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ జీవితం సమాజానికి కరదీపిక అని కొనియాడారు. నేర అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఖైదీల్లో మానసిక పరివర్తన కోసం శరీర ధారుఢ్యం కోసం యోగా, పుస్తక పఠనం, ఆటలు నిర్వహిస్తున్న జైలు సిబ్బందిని అదనపు కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా సమాజం పట్ల బాధ్యతను, రక్తదాన అవసరాన్ని గుర్తించుకొని రక్తాన్ని ఇచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి నర్మెట చంద్రశేఖర్, జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింహారావు, అధికారులు భిక్షపతి, రవీందర్, ఉమ్మగాని అరుణ్ కుమార్, శ్రీనివాస్, శేఖర్, నిరంజన్, నారాయణ, వైద్యులు లక్ష్మణ్, భార్గవ్, గొడుగు శ్రీనివాస్, సిబ్బందులు అవేత్, అచ్యుత్, సుధా మోహన్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా మహాత్ముడి జయంతి వేడుకలు

**సంగెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

జాతి పిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సంగెం మండలకేంద్రంతో పాటు తీగరాజుపల్లి, గవిచర్ల, గాంధీనగర్, కుంటపల్లి, చింతలపల్లి, తిమ్మాపురం, ఎల్గూర్ రంగంపేట, మొండ్రాయి, సోమ్లాతండా, కాపుల కనపర్తి, లోహిత, రామచంద్రాపురం, షాపురం, తదితర అన్ని గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సంగెం మండల కేంద్రంలో సంగెం గ్రామ సర్పంచ్ గుండేటి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవంలో సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూఢ సుదర్శన్ రెడ్డి పాల్గొని భారత జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. సంగెంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీపీ కళావతి మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం హింసను వీడి అహింసా, శాంతియుత పోరాటం ద్వారానే స్వాత్యంత్రం సాధించి భారత మానవాళికి స్వేచ్ఛాయుతను కల్పించి మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన గొప్ప మహోన్నతమైన మహనీయుడని, గాంధీ సాధించిన పోరాటం ద్వారానే దేశంలో మారుమూల గ్రామాలు సైతం అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. మహాత్ముని ఆశయ సిద్ధిని దేశ ప్రజలు నెరవేర్చాలని కోరారు. జడ్పీటీసీ గూఢ సుదర్శన్ మాట్లాడుతూ మహాత్మగాంధీ స్వతంత్ర సంగ్రామంలో ముఖ్యమైన భూమిక పోషించి భారతదేశ చరిత్రలోనే కాకుండా యావత్తు ప్రపంచ చరిత్రలోనే తనైదన చెరగని ముద్రవేశారని స్వతంత్ర సంగ్రామంలో హింసా మార్గం వదిలి అహింసా మార్గం ద్వారానే ఉపవాస దీక్షతో శాంతియుతంగా భారతావణికి స్వతంత్రాన్ని సాధించిపెట్టి ఈ భారతదేశానికే తన ప్రాణాన్ని అంకితం చేసి దేశ ప్రజల గుండెల్లో మహాత్మునిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు. అనంతరం సంగెం తీగరాజుపల్లి గ్రామ సభల్లో నూతనంగా మంజూరైన ఫించన్ కార్డులను ఆయా గ్రామ సర్పంచ్‌లు కరజుగుత్త రమా గోపాల్, గుండేటి బాబు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల రైతు సమితీ అధ్యక్షుడు కందకట్ల నరహరీ, సర్పంచ్‌లు దొనికెన రమా శ్రీనివాస్, యాకాంబరం వెంకటేశ్వర్ రావు, కావటి వెంకటయ్య, ఎర్రబెల్లి గోపాల్ రావు, జయశ్రీ దిలీప్ రావు, గూడ కుమారస్వామి, గుగులోతు మంగ్యానాయక్, ఉప సర్పంచ్‌లు సోలగుడి రఘు, కక్కెర్ల శరత్ బాబు, పంచాయితీ కార్యదర్శులు మమత, రవీందర్, సొసైటీ డైరెక్టర్ సోలగుడి భాస్కర్ రావు పటేల్, సంగెం ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, డీఆర్‌డీఏ సెర్ఫ్ సీసీ బొజ్జ సురేష్, మండల నాయకులు రంగరాజు శ్యాంసుందర్ పటేల్, గట్ట శ్రీనివాస్, కరజుగుత్త గోపాల్, హింగే చిరంజీవి, ఈ లక్ష్మణ్ రావు, బిట్ల సత్యనారాయణ, విజయ్ ప్రకాష్, కే. సదయ్య గౌడ్, పులి వీరస్వామిగౌడ్, వార్డు మెంబర్లు రంగరాజు అశోక్ పటేల్, రావుల సుగుణ, మోడెం రాజు, గజ్జెల రేణుక, మునుకుంట్ల మోహన్, ఎం. దయామని, సుజాత,మెట్టుపల్లి సుష్మ, వీవోఏలు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.



## అభాగ్యులకు బాసటగా

# నిలుస్తున్న దైవకృప ఆశ్రమం

## మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** ఆనాడు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనమందరము స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఈ ప్రాంతంలో అనేకమంది అనాధ పిల్లలతో పాటు వృద్ధులను చేరదీసి అభాగ్యులకు బాసటగా నిలుస్తున్న దైవకృప ఆశ్రమ వ్యవస్థాపకులు బానోత్ లోకేష్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అభినందించారు. ఆదివారం మండలంలోని రెడ్యాల గ్రామ శివారు సికింద్రాబాద్ తండా గ్రామ పంచాయితీ పరిధిలో ఆదరణ వృద్ధాశ్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, స్వామి వివేకానంద విగ్రహాలను గాంధీ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆవిష్కరించారు. అభాగ్యులకు రూరల్ సిఐ రవికుమార్ చేతుల మీదుగా దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వేమిశెట్టి వేణుమాధవ్, కార్యదర్శి గెల్లి మురళి, కోశాధికారి బొడ్ల రమేష్, జిల్లా చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసి ముత్యం వెంకన్న, పల్లా రామచంద్రా రెడ్డి, జంగాల వెంకటేష్, జర్నలిస్టు గొర్రె చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

## ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:** గత నెల 25న ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తున్న నేపథ్యంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ డా।। పాల్వాయి రాంమోహన్ రెడ్డి అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంతో పాటు కురవి గేటు సమీపంలో ఉన్న బంధం చెరువు ప్రాంతంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొనే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, నాయకులు మార్నేని రఘు, బోనగిరి గంగాధర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి గ్రామపంచాయితీలో

# గాంధీ జయంతి వేడుకలు

**ఎల్కతుర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామపంచాయితీ దామెర చింతలపల్లి తదితర గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ మేకల స్వప్న గ్రామ పంచాయితీలో కొమ్మిడి నిరంజన్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు యాదవ్ సెక్రటరీ తిరుపతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాల నాయకులతో పాటు గ్రామయువజన నాయకులు సంతోష్ సురేష్ అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత ఉంది

**-ఆడపిల్లలకు ఆప్యాయత పలకరింపులే బతుకమ్మ**

**-సంతాప సభలో ములుగు ఎమ్మెల్యే సీతక్క**

<ins>ఎల్కతుర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త</ins>

మండలంలోని బావుపేట గ్రామంలో శనివారం రోజున ములుగు ఎమ్మెల్యే సీతక్క కోలా రాజేశం గౌడ్ స్వతంత్ర సమరయోధుడు కోలా రాజేశం గౌడ్ 94 సంతాపాల సభకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. పూల రాజేశం గౌడ్ స్వతంత్ర సమరయోధుడు సోషలిస్టు విధానాన్ని పాటిస్తూ మూడు తరాలుగా ప్రజలకు సేవలు అందించారని ఈ



సందర్భంగా అన్నారు. బతుకమ్మ పండగ ఆచార సాంప్రదాయాలకు ప్రతీది ఈ బతుకమ్మ ఆడపిల్లలకు ప్రత్యేకంగా ఏర్పడ్డదే ఈ బతుకమ్మ అని ఆడపిల్లలను మహిళలను రక్షిద్దాం ఆడపిల్లలను ఆప్యాయత పలకరింపుల కోసమే ఈ బతుకమ్మ ఏర్పడ్డదని తెలంగాణలో బతుకమ్మ అతిపెద్దదని మహిళలకు బతుకమ్మ పండుగలను తంగేడు పూలతో ఆడుతూ ఆటపాటలతో ఆడుతూ ఉత్సాహంగా తెలంగాణనే కాకుండా మహిళలు ప్రపంచ దేశాల్లో ఈరోజు బతుకమ్మ ఏర్పడదని జరుపుకుంటున్నారన్నారు. మహిళల కోసమే ఈ బతుకమ్మ ఏర్పడదని బతుకుపో బతుకమ్మ ఆడపిల్లకు బతుకు అనే బతుకమ్మనే బతుకమ్మ పండుగ ప్రత్యేకంగా ఆడపిల్లల కోసమే ఏర్పడ్డారని ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్క విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాట్ల రాము ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి స్వతంత్ర సమరయోధులు కోల రాజేశం కుమారులు కోల జనార్ధన్, ప్రకాశం కోల రవి కోల అశోక్ కుటుంబ సభ్యులున్నారు.

# దున్నపోతుకు వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు

**-వీఆర్ఏలకు బియ్యం అందజేసిన బీజేపి నేత జేఎస్సార్**

<ins>భీమదేవరపల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త</ins>

భీమదేవరపల్లిలో వీఆర్ఏలు దున్నపోతు వినతిపత్రం అందజేశారు. ఆదివారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో కార్యాలయం ఎదుట బీజేపి నేత జన్నపురెడినడ సురేందర్ రెడ్డి, వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపి అనంతరం జీఎస్సార్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల పార్టీగా రూపాంతరం చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే సీఎం కేసీఆర్ ఇంటివాడని చెప్పుకోవడం తప్ప వీఆర్ఏ సమస్యలు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తూ వాళ్ల జీవితాలను రోడ్డుపాలు చేస్తున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే చిత్తశుత్తి ఉంటే వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం వీఆర్ఏలకు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఎల్కతుర్తి భీమదేవరపల్లి వీఆర్ఏలకు బియ్యం పంపిణీ చేశారు. వీఆర్ఏలతో పాటు జేఎస్సార్ విపతిపత్రం దున్నపోతుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు పృథ్వీరాజ్ వీఆర్ఏలు బీజేపి నాయకులు జేఎస్సార్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# బల్దియా కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

<ins>పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త</ins>

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని మున్సిపల్ మహిళా కార్మికులకు పట్టుచీరలు, సిబ్బందికి నూతన వస్త్రాలను పండుగ కానుకగా బహుకరించి వారికి స్వీట్లు పంపిణీ చేసి బతుకమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ దసరా పండుగలు పురస్కరించుకొని మున్సిపల్ సానిటేషన్ మహిళా



కార్మికులకు పట్టు చీరలు, సిబ్బందికి నూతన వస్త్రాలు ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్యంగా బల్దియా కార్మికులు ఎండా వాన చలి లెక్క చేయకుండా నిత్యం ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించే శ్రమజీవులని వారి శ్రమను గౌరవిస్తూ పండుగల సందర్భంగా వారికి నూతన వస్త్రాలను అందించడం మా బాధ్యతగా భావిస్తున్నామని స్థానిక కార్పోరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు బతుకమ్మ, దసరా పండుగకు మహిళా కార్మికులకు పట్టుచీరలు, సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్లు, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతి గర్వించదగ్గ మహా నేత బాపూజీ

**-బాపూజీకి నివాళి అర్పించిన మేయర్ గుండు సుధారాణి**

<ins>పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త</ins>

భరత జాతి గర్వించదగ్గ మహానేత బాపూజీ అని గ్రేటర్ వరంగల్ మహానగరపాలక మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బల్దియా ప్రధానకార్యాలయ ఆవరణలో గల మహాత్ముని విగ్రహానికి మేయర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో దేశ స్వాతంత్ర్యం సాధించారని, సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహనీయుడు



బాపూజీ అని, ప్రస్తుత తరుణంలో గాంధీయిజం అనే భావన వెలుగులోకి రావడానికి గాంధీజీ అవలంభించిన ఉన్నతమైన విధానలేనని, ఇలాంటి అహింసా మార్గం అవలంభించిన మమా గొప్పనేత బాపూజీ అని నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో కూడా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా బాపూజీ సందర్భాను సారంగా హాస్యాన్ని జోడించడంలో ప్రావీణ్యం మహాత్ముని సొంతం అని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రషీద్, ఎస్. ఈ ప్రవీణ్ చంద్ర, ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్, ఇంచార్జ్ ఈఈలు సంజయ్ కుమార్, రవికుమార్, బల్దియా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

# ఎల్కతుర్తి గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు

<ins>ఎల్కతుర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త</ins>



మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామపంచాయితీ దామెర చింతలపల్లి తదితర గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీపీ మేకల స్వప్న గ్రామ పంచాయితీలో కొమ్మిడి నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు యాదవ్, సెక్రటరీ తిరుపతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాల నాయకులతో పాటు గ్రామ యువజన నాయకులు సంతోష్ సురేష్ అని మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్

<ins>పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త</ins>

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 22, 23 డివిజన్లలోని సుమారు 60 మంది మున్సిపల్ మహిళా కార్మికులకు పట్టు చీరలు, సిబ్బందికి నూతన వస్త్రాలు బహుకరించడంతో పాటు కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి బతుకమ్మ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని మున్సిపల్ శానిటేషన్ మహిళా కార్మికులకు పట్టు చీరలు, సిబ్బందికి నూతన వస్త్రాలు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అందించడం జరుగుతుందని ముఖ్యంగా సానిటేషన్ కార్మికులు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిత్యం శ్రమిస్తూ పరిసరాలు శుభ్రం చేస్తూ, నగర ప్రజల ఆరోగ్యానికి భరోసాను అందిస్తున్న ఏకైక కష్టజీవులని ప్రపంచంలోని ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వారికి ప్రతి సంవత్సరం నూతన వస్త్రాలు అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా కార్మికులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత ఆడపడుచుల్లాగా మమ్ములను భావించి ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు పట్టుచీరలు సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గొప్ప మనసున్న మారాజుగా యెలుగం శ్రీనివాస్‌ను బల్దియా కార్మికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, స్థానిక పెద్దలు, గోపి. మాటేటి రాములు, మంద శోభా, సంపత్ రమేష్, మొగిలి, మండల శంకర్, రవి, సంపత్ కె, బక్కయ్య, పి.సత్యనారాయణ, జవాన్లు గొల్కొండ కుమారస్వామి, కొమ్ముదాసు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్సీ కడియంశ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కడియంశ్రీహరి మాట్లాడుతూ ఆనాడు తెల్లదొరల పాలనలో నలుగుతున్న భారతదేశ స్వాతంత్ర్యంకోసం అహింసా మార్గంలో పోరాటం చేసిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం మన సీఎం కేసీఆర్‌తో సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, లింగారెడ్డి, జిల్లానాయకులు బూర్ల శంకర్, కోతి రాములు, యార కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో..:**

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, నవతెలంగాణ దయన్న దివ్యాంగుల కమిటీ లయన్స్‌క్లబ్ ఆవోపా ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కురాంబాబు, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, గ్రామ సర్పంచ్ వి.యాకాంతరావు, ఎంపీటీసీ పురుషోత్తం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్‌ఖాన్, ఎల్లయ్య, ఎ.కృష్ణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ నాయకులు, దివ్యాంగుల సేవాసమితి నాయకులు రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, మద్దికుంట స్వామి, రాణి, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**– బచ్చన్నపేటలో..:**

మండలంలో ఎన్ఎస్‌యుఐ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యఅతిథులుగా ఎన్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, ఎంపీటీసీ పుష్ప బాలకిషన్‌గౌడ్, చెరుకూరి శ్రీనివాస్, దాచెపల్లి నర్సింగరావు, దేవరకొండ రమేష్, దాచెపల్లి రాజయ్య, బొమ్మెర్ల వేణు, వందన, నీల మల్లేశ్, బుర్రబాలమణి, గోలిబుచ్చిరాజు, ఎండి.గౌస్, రామ్మోహన్, అవదూత శ్రీనివాస్, నరేష్, జంపయ్య, మల్లయ్య, భాస్కరాచారి, నర్సిరెడ్డి, మోహన్, నర్సింహులు, నరేష్, జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.

**–కొడకండ్లలో..:**

మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ధరావత్ సురేష్‌నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి అహింస సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు వలబోజు రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు భిక్షపతి, ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్, దూదిమెట్లయాకేష్ మార్గం వంశీకృష్ణ, సత్యం, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

**– లింగాలఘణపురంలో..:**

మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అంజయ్యగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అహింసా అనే ఆయుధంగా చేసుకుని సత్యాగ్రహ మార్గంలో ఆంగ్లేయులను తరిమికొట్టి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిన జాతిపిత మహాత్మాగాంధీ అని, గాంధీ జయంతి సందర్భంగా వారిని నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజయ్య, డిప్యూటీ తహసీల్దార్ ఫణికుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:**

ప్రపంచశాంతికి మార్గదర్శి మహాత్మాగాంధీ అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజయ్య హాజరై మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన అభ్యున్నతికి కృషిచేసిన వ్యక్తి, అహింసా మార్గంలోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించింది మన గాంధీజి అని తెలిపారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం అని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ కావటి రాజయ్య, ఫతేషాపూర్ ఎంపీటీసీ శాగ నాగరాజు, కంచనపల్లి ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు, తిప్పారపు రమ్య, శివరాత్రి రాజు, శాగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.







## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గిరిజనులకు రిజర్వేషన్లు పదిశాతం అమలుకోసం జీవో



నెం 33 జారీ చేసినందుకు కృతజ్ఞతగా మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, జనగామ జిల్లా దిశ కమిటీ మెంబర్ మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేరాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజనులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పినవిధంగా చిన్నరాష్ట్రాలు అభివృద్ధికి సోపానాలని తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తజిల్లాలు, కొత్తరెవెన్యూ డివిజన్లు, కొత్తమండలాలు, కొత్త గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పినట్లుగా మా తండాలో మా రాజ్యం అనేనినాదంతో లంబాడ తండాలను, ఆదివాసి గుడాలను గ్రామపంచాయీలుగా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఘన్‌పూర్,చిల్పూర్ ఎస్టీసెల్ అధ్యక్షులు నునావత్ జైపాల్‌నాయక్, మాలోతు నవీన్‌నాయక్, జిట్టాగూడెం, ఉపసర్పంచ్ రవీందర్‌నాయక్, గ్రామ అధ్యక్షులు జైపాల్‌నాయక్, వార్డుసభ్యులు రమేష్, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

## పోచన్నపేట దుర్గామాత గుడికి స్వాగత తోరణం ప్రారంభం

**బచ్చన్నపేట, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

మండలంలోని పోచన్నపేట గ్రామ ప్రజల ఆరాధ్య దేవత దుర్గామాత స్వాగత తోరణాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామసర్పంచ్ గట్టు మంజుల, ఎంపీటీసీ మామిడి అరుణ ఐలయ్య మాట్లాడుతూ దుర్గామాత ఆలయం ఎదుట స్వాగత తోరణం ప్రత్యేకపూజలతో ప్రారంభించామన్నారు. ఉదయం గణపతిపూజ, పుణ్యవచనం, ద్వారపాలక పూజ, బలిహరణ, పూజాకార్యక్రమాలు ఘనంగాజరిగాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికిచెందిన కీ.శే.కొయ్యడి అంజయ్య జ్ఞాపకార్థం వారికుటుంబ సభ్యులు ఐదులక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన దుర్గామాత స్వాగత తోరణం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం స్వాగత తోరణం దాత కొయ్యడి శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కొయ్యడి రజిత శ్రీనివాస్‌గౌడ్, నవనీత శంకర్, రేఖభవాని లింగం, అర్చకులు కార్తిక్‌శర్మ, ఉపసర్పంచ్ జూల క్రిష్ణ, దుర్గామాత సీసీకెమెరాల దాత గుర్రాల రవీందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సత్పరివర్తనతో సాధికారత సాధిస్తున్న ఖైదీలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జాతిపిత అనుసరించిన అహింసా మార్గాన్ని అనుసరిస్తూ సత్పరివర్తనతో సాధికారిక దిశగా ఖైదీలు కొనసాగడం అభినందించాల్సిన విషయమని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఆదివారం గాంధీ జయంతి పురస్కరించుకుని జిల్లాజైల్లో ఖైదీ సంక్షేమ దినోత్సవంను జిల్లా జైలు సూపరింటెండెంట్ కర్నె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా జడ్జి శైలజ, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య,అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ పాల్గొని సభను జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాటాడుతూ కేవలం క్షణికావేశం తోనే నేరస్తులుగా ముద్రపడుతున్నారని జాతిపిత మహాత్మాగాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గాంధీజీ జైలు జీవితం గడిపిన తోటీ ఖైదీలతో శాంతియుతంగా అహింసా మార్గాన్ని ఎంచుకుని బ్రిటీష్ వారిని గడగడలాడించిన మహోన్నత వ్యక్తిని కలెక్టర్ కీర్తించారు. జిల్లా జడ్జి శైలజ మాట్లాడుతూ ఖైదీలకు ఉచిత న్యాయసౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటా అన్నారు. అందుకోసం జిల్లా కలెక్టర్ పాత డీఆర్‌డీఏ కార్యాలయాన్ని తమకు కేటాయించారని ఉచిత న్యాయసౌకర్యం అందించేందుకు వినియోగిస్తున్నామన్నారు. నేరాలు పునరావృతం కాకుండా శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేగాకుండా క్రీడలు, యోగా వంటి కార్యక్రమాలతో వారి మానసిక పరిపక్వత కొరకు కృషిచేస్తున్నామన్నారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా జైలు సూపరింటెండెంట్ కోరిక మేరకు జిల్లా కలెక్టర్ మూడు టీవీలను అందచేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, జైలు సూపరింటెండెంట్ కర్నె శ్రీనివాస్, సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**-గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి**

**-గంగారం గ్రామంలో స్వచ్ఛత హి సేవా**

**-ఒడిఎఫ్ ప్లస్ గ్రామంగా గంగారం**

కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ గ్రామంల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గంగారం గ్రామంలో జాతీపిత మహాత్మా గాంధీ జయంతి, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఒడిఎఫ్ సుస్థిరతో పాటు గణ, ద్రవ(తడి, పొడి చెత్త) వ్యర్థాల(మురుగు నీరు) సక్రమ నిర్వాహణ (ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించడం, మురుగు నీటిని ఇంకుడు గుంత/సైడ్ డ్రైన్‌లోకి పంపించడం) పరిసరాల పరిశుభ్రత, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, పాఠశాలల్లో మరుగుదొడ్లు కలిగి ఉండడం, గ్రామంలో 5 ఐఈసి పెయింటింగ్స్ కలవన్నారు. దీంతో గంగారం గ్రామాన్ని ఒడిఎఫ్ ప్లస్ గ్రామంగా ప్రకటించుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డితో పాటు ఉపసర్పంచ్ సేనం సమ్మయ్య, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్,అ ంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, విఓఏ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మహాముత్తారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడువలి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 153వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ..గాంధీఈ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని అన్నారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు రంగు రవీందర్, సీనీయర్ నాయకులు ముక్కెర రాంనారాయణ గౌడ్, బొబ్బిలి కొమురయ్య, గుండాల మహేందర్, లింగమల్ల రాజు, ముక్కెర రాజు, యువజన నాయకులు కొండగోర్ల అశోక్, చిట్టూరి కౌశిక్, పక్కల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయం

**-కాటారం సర్పంచ్ తోట రాధమ్మ**

కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయమని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అన్నారు. అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా సమన్వయంతో కలిసి పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతూ ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. కాటారం మండలకేంద్రంలో ఆదివారం సర్పంచ్ తోట రాధమ్మ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైనేజీలు, సిసి రోడ్డు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ లైట్లు, బతుకమ్మ ర్యాట్లు, రావణ వధ తదితర మొదులగు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా మురుగు కాల్వలు శుభ్రపరుచడం, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, దోమల నివారణ కోసం ఫాగింగ్ యంత్రం సహాయంతో స్ప్రే చేయించడం ఇతరత్రా పనులను ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అందుకుగాను అవగాహనను పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, రోడ్లపై చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడూ పంచాయతీ కార్మికులచే శుభ్రపరుచడం జరుగుతుందని అన్నారు. కాటారం గ్రామ పంచాయతీలో ఎన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు గ్రామ సభలో సర్పంచ్ తోట రాధమ్మ వెల్లడించారు. అనంతరం పలు అంశాలు, సమస్యల పట్ల తీర్మాణీలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, వార్డు సభ్యులు బుర్ర లక్ష్మయ్య గౌడ్, కొట్టె శ్రీహరి, గంట శ్రావణ్, బొడ్డు అశోక్, మంత్రి శ్రీజ, బెడిక గౌరమ్మ, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, గ్రామ ప్రజలు, నాయకులు, పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ భావితరాలకు ఆదర్శం

**-బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ భావితరాలకు ఆదర్శప్రాయుడని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో బిజేపి నాయకులతో కలిసి మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..జాతిపిత సూచించిన శాంతియుత మార్గం నేటి భావితరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ వస్తాదు, ఉడుముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్లలో ఘనంగా మహత్మ గాంధీ విగ్రహ ఆవిష్కరణ

**-ఘనంగా జయంతి వేడుకలు**

మల్హర్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో వాసవి క్లబ్, ఆర్యవూశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ వినగ్రహన్ని ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించి, గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆ్యవైశ్య మహాసభ అధ్యక్షులు రమేష్ హాజరయ్యారు. అనంతరం పలువురు మాట్లాడుతూ..సత్యమే వజయతే అని చాటి చెప్పిన మహత్ముని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. స్వతంత్ర ఉద్యమంలో శాంతి, అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను ఆచరించి విజయం సాధించి చూపిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, కొయ్యూరు ఉపసర్పంచ్ మమత, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పవిత్రం శ్రీనివాస్, మహాసభ జిల్లా బాధ్యులు అనంతుల రమేష్, వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కుక్కడపు అశోక్, ప్రధాన కార్యదర్శి బెజగం సతీష్, కోశాధికారి ఎలుగూరి శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి గుండా నరేష్, సభ్యులు ఒల్లాల రమేష్, నాగరాజు, ప్రసాద్, రేపాల ధనంజయ్, సత్యనారాయణ, హరిప్రసాద్, రాజబాబు, శివ, తాడిచర్ల వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పట్టుబడిన వాహనానికి వేలం

పలిమెల, అక్టోబర్ 2, ప్రభాతవార్త



పలిమెల మండలంలో ఎక్సైజ్ కేసులో పట్టుబడిన మహీంద్రా ఆల్ఫా ఆటో వాహనాన్ని ఈనెల 12న వేలం నిర్వహించనున్నట్లు పలిమెల ఎస్ఐ కె.అరుణ్ ఆదివారం తెలిపారు. వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్, పలిమెల ఎస్ఐ ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు వేలంలో పాల్గొని వాహనాన్ని స్వంతం చేసుకోవాలని ఎస్ఐ అరుణ్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణం కోసం భూమిపూజ

కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి అభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం ఆదివారం ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మొదటి చందాదారుని భక్తునిగా వసుమతి కరుణాకర్ రావు దంపతులు అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.5011 ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. ఈసందర్భంగా బల్మూర్ వసుమతి-కరుణాకర్ రావులను ఆలయ నిర్మాణ కమిటీ అభినందించి శాలువాతో సన్మానించారు. ఆలయ ప్రధాన అర్చకులు మాడుగుల నాగరాజు శర్మ ఆశీర్వచనం అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, పుల్లూరి రాజేశ్వర్ రావు, కటుకు రాయలింగు, జక్కు మొగిలి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కొట్టె శ్రీహరి, గోనె శ్రీనివాస్, పసుల రామచంద్రం, అడువాల లక్ష్మణ్, కొట్టె ప్రభాకర్, తోట వెంకటస్వామి, జాడీ రమేష్, రామిళ్ల మల్లయ్య, అక్కపాక లింగయ్య, మాచర్ల రాజు, చీమల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూకల్‌లో బతుకమ్మ విగ్రహం ఏర్పాటు

**-ఏర్పాట్లను పరిశీలించిన సర్పంచ్, ఎంపిటీసీ**

చిట్యాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని జూకల్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా బతుకమ్మ విగ్రహన్ని ఏర్పాటు చేశారు. సోమవారం సద్దుల బతుకమ్మ నేపథ్యంలో గ్రామ శివారులోని చెరువు వద్ద బతుకమ్మ విగ్రహం ఏర్పాట్లను చేశారు. నూతనంగా బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు సమీపంలో ఉన్న చెత్తను తొలగించి చదును చేశారు. ఏర్పాట్లను సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటీసీ జంబుల తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మొగుళ్ళపల్లి,అక్టోబర్2,ప్రభాతవార్త:



స.హ చట్టం రక్షణవేదిక ఆద్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స.హ చట్టం రక్షణవేదిక జిల్లా అద్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... హింసా వద్దు-అహింసా ముద్దు అని చాటి చెప్పిన మహూన్నత వ్యక్తి జాతిపిత గాంధీ అన్నారు. అయన చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెక్క శంకర్, వెంకటనారామణ, రంజిత్, అశోక్, మొండయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో మహాత్మగాంధీ 153వ జయంతి వేడుకలను భూపాలపల్లి మున్సిపాలిటిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గాంధీ చిత్ర పటానికి చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, బద్ది సమ్మయ్య, పానుగంటి హారికశ్రీనివాస్, కమీషనర్ అవినాష్, కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఇర్పాన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు అజయ్, షాబీర్‌ఖాన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి ఆద్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని సుభాస్ కాలనీలో బీజేపి అనుబంద ఓబీసీ మోర్చా ఆద్వర్యంలో మహాత్మగాంధీ 153వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంబాల రాజయ్య, లావుడియా శ్రీనివాస్, గట్ల శ్రీనివాస్, గుగులోత్ రాజు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయ ఆవరణలో ఆదివారం దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఏడవ రోజు అమ్మవారికి అభిషేకం, చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# ప్రణాళికా బద్దంగా...పంచాయతీ అభివృద్ధి

**-ప్రగతికి వేదికగా వేములపల్లె నిలించింది**

**-సర్పంచ్ బెల్లంకొండ మాదవిశ్యామ్‌సుందర్ రెడ్డి**

మొగుళ్ళపల్లి,అక్టోబర్2,ప్రభాతవార్త:




మండలంలోని వేములపల్లి గ్రామం అబివృద్ధి బాటలో పయనిస్తుంది. గ్రామస్తుల సహకారంతో సర్పంచ్ బెల్లంకొండ మాదవి శ్యామ్‌సుందర్ రెడ్డి, గ్రామపంచాయితీ పారిశుధ్యం, పచ్చదనంకు ఆరోగ్యకరమైన నిర్ణయాలతో, అబివృద్ధి పధకంలో దూసుకెళ్లేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, జెడ్పిచైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సహకారంతో గ్రామానికి పెద్ద ఎత్తున నిదులు తీసుకువచ్చి ప్రజల అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రణాళికా బద్దంగా పని చేస్తూండటంతో ప్రజల్లో సర్పంచ్ పట్ల మంచి పనిమంతురాలుగా పేరు తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అబివృద్ధి పనులు సశ్మాసన వాటిక, డంపింగ్‌యార్డు, సెగ్రెషన్‌షెడ్డు, పల్లెప్రకృతి వనాలను పూర్తిచేసి అబివృద్ధిలో గ్రామాన్ని అగ్రభాగాన నిలిపి అవార్డు పొందారు.

ప్రగతి సాదిస్తున్నాం

ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకుపోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రకృతి, హరితహారంతో గ్రామంలో పచ్చదనం పెంపునకు కృషిచేయడం జరిగింది. పల్లెప్రగతితో గ్రామంలో అంతర్గత రోడ్లను సీసీ రోడ్లగా మార్చి, మౌలిక వసతులను సమకుర్చుకోని గ్రామ రూపురేఖలను మార్చడం జరిగింది. ఇదే స్పూర్తితో ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి కోరకు 22 కోట్ల ఖర్చు చేయడం జరిగింది. మునుముందు గ్రామానికి మరిన్ని నిదులు తీసుకువచ్చి అబివృద్ధికి కేరాఫ్‌గా గ్రామాన్ని తీర్చిద్దిడం జరుగుతుంది . గ్రామస్తులు, అదికారులు, ప్రజాప్రతినిదుల సహకారంతో ఉత్తమ సర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగింది. ఈఅవార్డు మరింత బాధ్యత పెంచింది. గ్రామ పంచాయితీలు అబివృద్దిలో పోటితత్వం పెంచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. అవకాశాలను అందిపుచ్చుకోని గ్రామాన్ని రోల్ మాడల్‌గా తీర్చిదిద్దడానికి స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్ళడం జరుగుతుంది.

**అందరి సహకారంతో మరింత అబివృద్ధి**

**-సర్పంచ్ బెల్లంకొండ మాదవిశ్యామ్‌సుందర్ రెడ్డి**

గ్రామమే ఇల్లు ప్రజలే దేవుళ్ళు గా భావించి పనిచేయడం జరుగుతుంది. గ్రామ పంచాయితీ నిర్మాణానికి భూదానం చేయడం జరిగింది. ప్రభుత్వం అందించే నిదులతో పాటు, స్వంత నిదులు, దాతల సహకారంతో పలు కార్యక్రమాలు చేయడం జరిగింది. మునుముందు అందరి సహకారంతో గ్రామంలో మరిన్ని అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.



## వర్ధన్నపేట ఎంఎల్ఏ దిష్టిబొమ్మ దగ్ధం

కోల్‌బెల్ట్, అక్టోబర్ 02, ప్రభాతవార్త



మందక్రిష్ణ మాదిగకు వారసత్వ ఆస్తి 24 గుంటల భూమిని వర్ధన్నపేట ఎంఎల్ఏ అనుచరులు ధరణి పోర్టల్‌లో మార్పిడి చేయటాన్ని నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి, జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న, కో ఆర్డినేటర్ బొల్లి బాబు, కో కన్వీనర్ నోముల శ్రీనివాస్, రేణుకుంట్ల కోంరయ్య, నాయకులు గాజుల బిక్షపతి, సురేష్, దోర్నాల రాజేందర్, మంద తిరుపతి, సిరిపంగ చంటి, ఓనపాకల కుమార్, మిరపటి అశోక్, బొడికల శ్రీకాంత్, రేణుకుంట్ల నరేష్ పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమానికి సీఎం కృషీ హర్షనీయం

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త



గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసిఆర్ కృషి చేయటం హర్షనీయమని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షుడు అజ్మీర దేవేందర్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కేసిఆర్ కృషి చేస్తున్నారని, ముఖ్యంగా దేశ రాజకీయాల్లోకి కేసిఆర్ రావాలని కోరారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గిరిజన లంబాడీలు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థిక ప్రయోజనం పొందాలని సూచించారు. గిరిజనుల మూడు శాతం గల రిజర్వేషన్‌లు 10 శాతంకు పెంచటం దేశం గర్వించదగినదని అన్నారు. అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని అన్నారు. ఏ రాజకీయ పార్టీ చేయని రిజర్వేషన్ పెంపు టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, ఇందుకు గిరిజనులు రుణపడి ఉంటారని దేవేందర్ నాయక్ అన్నారు.

## ఘనంగా ఎల్ఐసి ఆవిర్భావ వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త



భారతీయ జీవిత భీమా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అమృత వర్షిణి అనాధ ఆశ్రమంలో ఆదివారం వృద్దులు, వికలాంగులకు పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. బ్రాంచీ అద్యక్షుడు గీట్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, కోశాధికారి వనం కుమారస్వామి, డివిజనల్ ఈసి మెంబర్ కర్రు రాజేందర్, గౌరవ అద్యక్షుడు పైండ్ల తిరుపతి, సీనియర్ ఏజంట్లు గోనే భాస్కర్, లకిడే జయవర్ధన్, పసుల శ్రీనివాస్, చిప్ప సాయిరాం, చుక్కల రాజ్‌కుమార్, హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కేసిఆర్‌కు పాలాభిషేకం

భూపాలపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

గిరిజనులకు రిజర్వేషన్ పెంచినందుకు గాను తెలంగాణ రాష్ట్ర సీఎం కేసిఆర్ చిత్ర పటానికి ఆదివారం సేవాలాల్ సేన నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అద్యక్షుడు బానోతు రాజునాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అద్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్‌లు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో గిరిజనులకు జనాబా దమాషా ప్రకారం రిజర్వేషన్‌లను పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఫిబ్రవరి 15 సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని, గిరిజన ఆదివాసీల పండుగలైన తీజ్‌ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. బంజారా భవన్ నిర్మాణం కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎకరం భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోరిక రాహుల్ నాయక్, శారద, మదుకర్‌నాయక్, రాజు నాయక్, దేవేందర్ నాయక్, రాజు నాయక్, రాకేష్ నాయక్, ఈశ్వర్ నాయక్, యాకోబు నాయక్ పాల్గొన్నారు.



# గాంధీ ఎంచుకున్న శాంతి మార్గం ఆదర్శనీయం

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు మహాత్మా గాంధీ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మాగాంధీ అని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీ జయంతి సందర్భంగా గాంధీ పార్కులో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మార్నేని వెంకన్న, గోగుల రాజు, సూదగాని మురళి, మార్నేని రఘు, బోనగిరి గంగాధర్, డౌలాకర్ శంకర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి**

దేశంలోని ప్రజలకు బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగించేందుకు స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో గాంధీ పార్కు ఆవరణలో గాంధీ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతురాజు రాజు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి జగన్, కాంగ్రెస్ నాయకులు ఎండీ అరుణ్, లింగాల వీరభద్రం, వెన్నమల్ల వెంకట స్వామి, పద్మం ప్రవీణ్, తిప్పర్తి శ్రీధర్, నీరుడి సురేష్, మాజీ వార్డు కౌన్సిలర్ చలమల్ల నారాయణ, సీతారాములు, విజయలక్ష్మి, రమేష్, భూక్యా విజయ, కర్ణాకర్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

**గోప సంఘం ఆధ్వర్యంలో**

జిల్లా కేంద్రంలోని గోప అఫీషియల్స్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బెల్లకొండ శ్రీనివాస్, నాయకులు నాగార్జున, కృష్ణయ్య, యాదగిరి, అశోక్, కుమారస్వామి, పాల్గొన్నారు.





## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ప్రగతి నిరోధక మతోన్మాద బిజెపి ఆగడాలను ప్రతిఘటిద్దాం

*కురవి, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

విచ్ఛిన్నకర మతతత్త్వ విధానాలు ఎజెండాలుగా పాలన కొనసాగిస్తున్న బిజెపి ఆగడాలను ప్రగతిశీల శక్తులు సమిష్టిగా ప్రతిఘటించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం



మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మతతత్త్వ విచ్ఛిన్నకర శక్తుల ఆగడాలు - ప్రగతిశీల శక్తుల ఐక్యత కర్తవ్యం అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం కర్ణం రాజన్న అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా భారతదేశ సమైక్య విధానానికి రాజ్యాంగ మూల సూత్రాలకు బిజెపి సనాతన విధానాల వలన ప్రమాదం ఏర్పండిందని దీనిని ఎదుర్కోవడానికి పార్టీలు వేరైనా ప్రగతిశీల లౌకికవాదులమైన మనము ఆయా స్థాయిలలో సమర్ధవంతంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. అట్లే సిపిఐ జాతీయ 24వ మహాసభలు దేశంలో ప్రజాతంత్ర లౌకికవాద శక్తులను ఏకం చేయడానికి వేదికగా అందరూ హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రంగన్న గౌడ్, టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రవి నాయక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మండల సభ్యులు సామ పాపయ్య, లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు భీమా నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, తురక రమేష్, బుడమ వెంకన్న, కన్న వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, పోలేపాక వెంకన్న, నిలుగొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

**- తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం 20 శాతం ఉన్న యాదవులకు



20 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ డిమాండు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మొదలుకొని మలిదశ ఉద్యమంలో బెల్లి లలిత, సాయికుమార్ లాంటి యాదవులు ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, రాష్ట్రం ఏర్పడిన యాదవుల బ్రతుకులు మారడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు నేతల వెంకన్న, ప్రధాన కార్యదర్శి సంద మహేష్, బాబూరావు, దిలీప్, పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు నిత్యావసర సామాగ్రి పంపిణీ

*డోర్నకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

సమస్యల పరిష్కారం కోసం అనేక రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ గ్రామ స్థాయిలో విధులు నిర్వహిస్తులు వీఆర్ఏలు నిరవధిక సమ్మె



చేస్తున్నారు. అయితే వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో వారికి సంఘీ భావంగా కొన్ని సంఘాల నాయకులు ఆదివారం మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జేఏసీ చైర్మన్ ఆలేటి బాలకృష్ణ, కో చైర్మన్ దార్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శి జువ్వాల గోపరాజు, కన్వీనర్ కట్టు నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో గాంధీ జయంతి వేడుకలు**

మండలంలోని బూర్గుపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ బజ్జూరి ప్రమీల గాంధీ చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా చేసుకొని అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, సమానత్వంతో పాటు స్వాతంత్ర్యాన్ని అందించిన గొప్ప మహనీయులు గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేముల రమాదేవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి జాతిపిత మహాత్మా గాంధీ

**- ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

*మరిపెడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

భావితరాలు ఆదర్శంగా జాతిపిత మహాత్మాగాంధీ నిలిచారని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతీయువకులు చెడు మార్గాలను ఎంచుకోకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, మాజీ ఎంపీపి వెంకన్న, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



## చిన్ననాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులే

*మరిపెడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరికి బాల్యం నాటి తీపి జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులే అవుతాయని 1997- 98 విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు. ఆదివారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు పాఠశాలలో ఒక చోట కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆనాటి గురువులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, కృష్ణ, యాకయ్య, భరత్, డిఎస్ జ్యోతి, భావ్‌సింగ్, సుప్రియ, కిషోర్, మహేష్, శ్రీశైలం, అశోక్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సమస్యల పరిష్కారదిశగా కెవిపిఎస్ కృషి

*గార్ల, అక్టోబర్2 ప్రభాతవార్త:*

కెవిపిఎస్ ఆవిర్భావం23యేండ్ల నుండి సామాజిక సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తుందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత ఎల్లయ్య అన్నారు. కులవివిక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ ధినోత్సవం సందర్భంగా ఆదివారం పినిరెడ్డిగూడెం గ్రామంలో, స్థానిక అంబేద్కర్ నగర్‌లో కెవిపిఎస్ సీనియర్ నాయకులు వంగూరి పాపయ్య, అక్కిసైదులు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా చింత ఎల్లయ్య మాట్లాడుతు సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాల దిశగా ఏర్పడిందని, ఎస్సి, ఎస్టి కమీషన్ సబ్‌ప్లాన్ చట్టం, స్మశానవాటికల స్థలాలు, దళితులకు 101యూనిట్ల వరకు ఉచిత కరెంట్‌కై, కులాంతర వివాహల ప్రోత్సాహం రెండులక్షల 50వేలకు పెంపుకు, సంక్షేమ హస్టల్ విద్యార్థుల నెలసరి 5వేలు ప్రాథమిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసి సాధించడం జరిగిందని అన్నారు. కరోనా గడ్డుకాలంలో 20లక్షల విలువైన సేవాకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దళితులకు 300యూనిట్ల ఉచిత కరెంట్, సంక్షేమహస్టల్ సమస్యల, కాస్మోటిక్ చార్జిల పెంపు, దళితబంధు అన్నికుటుంబాలకు అందాలని, సామాజిక న్యాయం, ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణ కోసం కెవిపిఎస్ దశలవారిగా పోరాటాలు చేయనున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు కాగితపు ఎల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు భూక్యహరినాయక్, ఎం.గిరిప్రసాద్, యుగేందర్, వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, ఎంవి రమణ, ఎం.నాగమణి, వి.కొండయ్య, వెంకన్న, ఎం.కొండయ్య, బాలు, తదితరులున్నారు.



# భారత దేశానికి కేసిఆర్ పాలన అవసరం

## జయపురం బ్రిడ్జి సహాకారంకోసం కృషి

## శవరాజకీయాలు చేస్తున్న బిజేపికి బుద్ది చెప్తాం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**నెల్లికుదురు,అక్టోబర్ 2,ప్రభాతవార్త**

మోడీ పాలనతో దేశప్రజలు విసిపోతున్నారని,భారత దేశానికి కేసిఆర్ పాలన అవసరమని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.అనంతరం స్థానిక సర్పంచ్ నల్లాని నవీన్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అసరాపెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...కేసిఅర్ పాలనలో తెలంగాణ శరవేగంగా అభివృద్ది చెందుతుందన్నారు.కేసిఅర్‌వైపు యావత్తు భారతదేశంలోని ప్రజలు ఎదిరిచూస్తున్నారన్నారు.జాతీయ రాజకీయాల్లోకి కేసిఅర్ రావల్సిన తరుణం అసన్నమైందన్నారు.మునిగలవీడు,జయపురం బ్రిడ్జి సాధనకు కృషిచేస్తామన్నారు.దశలవారిగా దళితబంధు,గిరిజన బందు,డబుల్‌బెడ్ రూంలను లబ్దిదారులకు అందచేయనున్నామన్నారు. ఐఖ్యమత్యంతో గ్రామాన్ని అభివృద్ది చేసుకోవాలన్నారు.తాను ఇనుగుర్తి మండలంను తీసుకొని వస్తానని శపధం చేసి,నేడు ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటుచేసి చూపించామన్నారు.మహత్ముడు కలలు కన్న గ్రామస్వం రాజ్యంకోసం మహనీయుని అడుగుజాడల్లో నడువాలని సూచించారు.నేడు గ్రామంలో పాతవి 401 పెన్షన్లు పొను,కొత్తగా 108 పెన్షన్లను మంజూరి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,అర్‌ఎస్‌ఎస్ మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,ఎంపిటీసి నల్లాని శోభ ,శ్రీశైలం యాదవ్,సూర్యప్రకాష్,ఎల్లయ్య,ప్రవీణ్‌రావు,గట్టు ప్రభాకర్,దర్శనం బిక్షపతి,దాసరి ప్రకాష్,ఎడ్ల మహేష్,ఉపేందర్ పాల్గొన్నారు.



# నైనాలలో బతుకమ్మ విగ్రహాతల్లి విగ్రహా ఆవిష్కరణ

**నెల్లికుదురు,అక్టోబర్ 2,ప్రభాతవార్త**

మండలంలోని నైనాల గ్రామంలో శ్రీవెంకటేశ్వరసేవా సమితీ ఆధ్వర్యంలో చిర్ర శ్రీనివాస్,దండంపెల్లి వెంకటసాయిలు,బత్తిని అజయ్‌కుమార్,చట్ల వెంకన్న నేతృత్వంలో చేపట్టిన బతుకమ్మ విగ్రహాతల్లి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,అర్‌ఎస్‌ఎస్ మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్‌లతో పాటు కళాకారులు వెన్నాల శ్రీ,ఎర్రన్న,ఇనుగుర్తి మదు,చట్ల వెంకట్, పలువురు గ్రామప్రజలు,నాయకులతో కలిసి బతకుమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బొమ్మగాని సందీఫ్,ఆకుల యాకేష్, శివార్ల కొంరయ్య,పెరుమాండ్ల సూరయ్య,దేవేందర్‌రెడ్డి,ఏఐటియుసి జిల్లా నాయకురాలు లక్ష్మినర్సమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.



# కేసీఆర్,దయాకర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం

**పెద్దవంగర,అక్టోబర్ 02,ప్రభాతవార్త**

గిరిజనుల ఆత్మ గౌరవాన్ని పెంపోదించే విధంగా 10 శాతం రిజర్వేషన్ ప్రకటించిన సీయం కేసీఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల నాయకులు పాలాభిషేకం చేశారు.అనంతరం బాణసంచా,టపాసులు కాల్చి ,స్వీట్లు పంచిపెట్టి అనందం వ్యక్తం పరిచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ది కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సుధీర్‌బాబు,ముత్తినేని శ్రీనివాస్,బానోతు వెంకన్న నాయక్,బానోతు సోమన్న నాయక్,ధారవత్ రమేష్,భాస్కర్ నాయక్,బాలు నాయక్,పూల్‌సింగ్ నాయక్,దేవేందర్ నాయక్,మల్లికార్జునచారి,సర్పంచ్ రాజేందర్ నాయక్,గోపాల్ నాయక్, హెమానినాయక్,కిషన్ నాయక్,భూక్య దస్రునాయక్,రెడ్య నాయక్,ఎర్ర వెంకన్న,వీరారెడ్డి,ఇబ్రహీం తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా గాంధీ 153వ జయంతి వేడుకలు

**పెద్దవంగర,అక్టోబర్ 02,ప్రభాతవార్త**

మండలంలో జాతిపిత మహాత్మ గాంధీ 153వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలో జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయి సుధీర్‌బాబు,మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మ, చిట్యాలలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి,గట్లకుంట గ్రామంలో సర్పంచ్ చింతల భాస్కర్‌లు గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్యం కోసం పాలకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్,మండల ఏస్సి సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగమూర్తి,ఉప సర్పంచ్ రాము,పిఏసిఎస్ డైరెక్టర్ అనపురం రవి,నాయకులు సుధీర్‌బాబు,నిమ్మల శ్రీనివాస్,వెంకన్న, వెంకటయ్య,మహేష్,హరిష్,పరమేష్,దేశెట్టి మహేష్, సత్యనారయణ ,సోమన్న తదితరులు పాల్గోన్నారు.

**కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో...**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల కుమారస్వామి,నాయకులు దేవా నాయక్,సీతారాం నాయక్,అనపురం శ్రీను,పన్నీరు,వేణు,వినోద్ తదితరులు పాల్గోన్నారు.



# మండల యూత్ కాంగ్రేస్ కమిటీ ఎన్నిక

**నర్సింహులపేట,అక్టోబర్ 2,ప్రభాతవార్త**

మండల యూత్ కాంగ్రేస్ కమిటీని ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు అయ్యప్పరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులుగా చిర్ర సతీష్‌గౌడ్,వర్కింగ్ అధ్యక్షులుగా పొన్నం శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శిగా రాజేందర్ నాయక్,ఉపాద్యక్షులుగా లింగన్న,కోశాధికారిగా కొంపెల్లి యాకయ్య,సహాయ కార్యదర్శిగా సురేష్‌నాయక్,వీరన్న కార్యవర్గ సభ్యులుగా ఉపేందర్‌గౌడ్,యాకన్నలను ఎన్నుకున్నారు.








# పర్టిలైజర్ అండ్ సీడ్స్ మండల కమిటీ ఎన్నిక

**నర్సింహులపేట,అక్టోబర్ 2,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పలు గ్రామాల పర్టిలైజర్ అండ్ సీడ్స్ షాపుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా కోడకంటి నాగరాజు,ఉపాధ్యక్షుడిగా పాగిడిపాల రమేష్,ప్రధాన కార్యదర్శిగా గుంటక వెంకన్న,సభ్యులుగా జాటోత్ గోపాల్ నాయక్,మంచిల్ల సురేష్,దేవసాని దామోదర్, బోమ్మరబోయిన అనిల్,బోల్లు భీరన్న,పోడిశెట్టి జగన్నాధంలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడికి శాలువాతో సన్మానించారు.



# గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజయ్య

**జఫర్‌గడ్, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

విద్యార్థులు గాంధీయ మార్గాన్ని అనుసరించి నవసమాజంలో బావి భారత పౌరులుగా ఎదగాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ శాంతి అహింసలను ఆయుధంగా చేసుకుని స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి సహాయ నిరాకరణ, విదేశీ వస్తు బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం లాంటి శాంతియుత పోరాటాలతో మహాత్మాగాంధీ స్వాతంత్ర్యంను సాధించారన్నారు. సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యబద్ధంగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారుతెలంగాణ పునఃనిర్మించడంలో భాగంగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ కనకయ్య, సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్యపాల్గొన్నారు.



# దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం

**లింగాలఘణపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త:**

దూర్గమాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం లింగాల ఘణపురం మండలం నవాబుపేట గ్రామంలోని దుర్గామాత వద్ద మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు సమిష్టిగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణకు ఏర్పాట్లు

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుక సందర్భంగా మండలంలోని ఏపూరు, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో బతుకమ్మ విగ్రహాల ఆవిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్, పూనెం యాకయ్య, ఎంపిటిసి వాంకుడోతు సరితభగవాన్‌ల ఆధ్వర్యంలో వారి ఆర్థికసాయంతో ఈ బతుకమ్మ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా గ్రామాలలోని పల్లె ప్రకృతి వనాల్లో వీటిని ఆవిష్కరించి సద్దుల బతుకమ్మ నిర్వహణకు పనులు యుద్ధప్రాతిపదికన



చేస్తున్నారు. ఏపూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న బతుకమ్మ విగ్రహాలకు గద్దెతో సహా రూ. లక్ష వ్యయం చేస్తున్నట్లు సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్ తెలిపారు. అదే విధంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో విగ్రహాల ఏర్పాటుకు ఎంపిటిసి సరితభగవాన్ రూ.50వేలు ఆర్థిక సాయం అందివ్వగా మిగిలిన మొత్తం తాము సేకరించి వెచ్చిస్తున్నట్లు సర్పంచ్ పూనెం యాకయ్య తెలిపారు. మొత్తానికి కొత్తగా బతుకమ్మ విగ్రహాల ఏర్పాటుతో ఈసారి ఈ రెండు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుక ప్రత్యేకతను సంతరించుకోనుంది.

## సరస్వతీ దేవిగా దుర్గామాతకు పూజలు

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు సరస్వతిదేవి రూపంలో భక్తుల పూజలందుకున్నారు. అమ్మవారిని తెలుపు రంగు చీర, పూలమాలలతో అలంకరించిన నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరులోని షిరిడి సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతిమాతగా దర్శనమిచ్చిన అమ్మవారికి ఒడిబియ్యం నింపి మంగళహారతులు పట్టారు. పట్టణంలోని నర్సంపేట ప్రధాన రహదారిపై ఉన్న బేకరి వద్ద నిర్వహిస్తున్న అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి వీణాపాణిగా భక్తులు పూజలు చేసారు. సరస్వతి కవచం, సరస్వతి ద్వాదశనామ స్తోత్రాలు పఠించి నైవేద్యం సమర్పించారు. అదే విధంగా ఏపూరు, తీగలవేణి గ్రామాలలో కూడా దుర్గామాత వేడుకల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించగా ఏపూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గూడూరు మండలంలో గాంధీ జయంతి

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో, మహాత్ముడి విగ్రహాలు ఉన్నచోట ఈ వేడుకలు నిర్వహించారు. గూడూరులోని నెక్కొండ రోడ్డులో ఉన్న మహాత్ముడి విగ్రహానికి వివిధ కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా కొల్లాపురం గ్రామంలో ఉన్న మహాత్ముడి విగ్రహానికి కూడా అక్కడి సర్పంచ్ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి వేడుక నిర్వహించారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, ఎంపిడిఓ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొనగా తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. గూడూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో



## యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరిగి మధు నియామకం

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

గూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. గతంలో మాదిరిగానే మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బొల్లికొండ మధును మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.అయప్పరెడ్డి నియమాకపత్రం జారీ చేసారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యదర్శులు ఆమోదం మేరకు తనను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు నియామకపత్రంలో పేర్కొన్నారని మధు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 1న జరిగిన డిసిసి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని, అదేరోజు తనకు నియామకపత్రం జారీ చేసారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామపంచాయతీల్లో బతుకమ్మ వేడుకలు

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీలలో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మండల



కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయంతో పాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో ఈ వేడుకల నిర్వహణకు ఏర్పాటు చేయగా ఆయా పంచాయతీల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పొదుపు సంఘాల మహిళలు, మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసారు. ఈనెల 3న గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. వేడుకల నిర్వహణ అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాలలోని చెరువులు, కాలువలు, వాగుల్లో నిమజ్జనం చేసారు.

## కేసముద్రంలో స్టేడియం ఏర్పాటు చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

క్రీడాకారుల సౌకర్యం దృష్ట్యా కేసముద్రం మండల కేంద్రంలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని పీపుల్స్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ చైర్మన్ బనిశెట్టి విజయవెంకటేష్ డిమాండ్ చేసారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజి పాదాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తేవడానికి గాంధీజి ముఖ్య భూమిక పోషించారని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇంకా దారిద్ర్యం పోలేదని, ఆకలిచావులు, మానభంగాలు ఇంకా కొనసాగుతునే ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలో మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నారని, మద్యం మనిషిని బానిసగా మారుస్తుందని అన్నారు. రాష్ట్ర యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం కల్పించాలని, చేతివృత్తులను నేర్పించి ఉపాధి అవకాశాలు చూపించాలని కోరారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు కేసముద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తొనుపునూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## బతుకమ్మ చీరెలు పంపిణి

కేసముద్రం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ లక్ష్మీపతి



ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి చేసారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చీరెలు పంపిణి చేసిన సర్పంచ్ మాట్లాడుతూ ఆడపడుచులకు బతుకమ్మ చీరెలు కానుకగా ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య కన్య, వార్డ్‌మెంబర్ కక్కెర అయిలయ్య, తాడూరి కవిత ఉమేష్, పంచాయతి కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు వాణి, జ్యోతి, ఆశ వర్కర్ కనకలక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు సహకరించాలి

### ఎమ్మెల్యే సీతక్కకు ఆదివాసీ ఉద్యోగుల వినతి

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్కకు ఆదివాసి ఉద్యోగుల సంఘం మండలశాఖ విజ్ఞప్తి చేసింది. ఆదివారం పట్టణంలోని చంద్రుగూడెం



ప్రాంతంలోని తమ బంధువుల ఇంటికి వచ్చిన సీతక్కను కలిసిన ఆదివాసీ ఉద్యోగులు రోడ్డు విషయంలో వినతిపత్రం అందజేసారు. దొరవారితిమ్మాపురం గ్రామం నుండి కొత్తగూడ మండలంలోని కార్లాయి గ్రామం వరకు పక్కా రోడ్డు నిర్మాణం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీతక్క తిమ్మాపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు తనవంతు సహకారం పూర్తి స్థాయిలో అందిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సీతక్కను సన్మానించారు. కార్యక్రమంలో దొరవారి తిమ్మాపురం ఉపాధ్యాయుడు పెనుక ప్రభాకర్, సంఘం నాయకులు అయిలబోయిన వీరయ్య, ముయ్యబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్, పూనెం సమ్మయ్య, ఊకె లక్ష్మయ్య, కొట్టెం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## రిజర్వేషన్ పెంపుపై క్రీడాకారుడి హర్షం

కేసముద్రం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంలో గిరిజనులకు రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచుతూ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల మండలానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు ఆలోజీనాయక్ హర్షం వ్యక్తం చేసారు. గిరిజనులకు విద్య, ఉపాధి అవకాశాల్లో ఈ రిజర్వేషన్‌ను అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయం గొప్పదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జిఓ విడుదల చేసిన సిఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని గిరిజన జాతి కెసిఆర్‌కు రుణపడి ఉంటుందన్నారు.

## ప్రజలందరు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

### మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:
పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ మేరకు తెలంగాణ ఆడపడుచులు అందరికి ప్రత్యేకించి ఉమ్మడి వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, మహిళలుకు మంత్రి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు పండుగని ఆనందోత్స వాల మధ్య తగు జాగ్రత్లతో నిర్వహించుకోవాలని మంత్రి సూచించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. రూ.339.73 కోట్లతో కోటికి పైగా మహిళలకు వివిధ డిజైన్లలో చీరలు పంపిణి చేయడం జరిగిందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికి ఓ తండ్రిలా, పెద్దన్నలా సీఎం కేసీఆర్ చీరలు సారెలతో పండుగలను గొప్పగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. మహిళలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.



## అమ్మవారిని దర్శించుకున్న కడియంశ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2, ప్రభాతవార్త:
శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో శ్రీమాత ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు ఆదివారం మూలానక్షత్రం అమ్మవారుగా దర్శనమిచ్చారు. ఈసందర్భంగా అమ్మవారికి వేదపండితులు శేఖర్‌శర్మ ఆధ్వర్యంలో లక్షపూల అర్చన చేశారు. అమ్మవారిని సరస్వతి మాత అవతారంలో అలంకరించారు. ఈసందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దర్శించుకుని అమ్మవారి ఆశిస్సులు పొందారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మాత ఆశిస్సులు తీసుకున్నారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదెవెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, జిల్లానాయకులు నీల గట్టయ్య, కమిటీ అధ్యక్షులు గడ్డం కృష్ణమూర్తి, సభ్యులు పల్లెర్ల రంజిత్, గన్నుకార్తిక్, వెళ్లే సురేందర్, గడ్డం విష్ణు, శంకర్,ఎదునూరి సతీష్, అశోక్, శరత్, భక్తులు పాల్గొన్నారు.



## జాతిని సంఘటితపరచి ఏకతాటిపై నడిపించిన మహోన్నత వ్యక్తి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
స్వాతంత్రం కోసం దేశ ప్రజలను ఒకతాటిపై నడిపించిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని అదనపు కలెక్టర్‌తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అహింసా మార్గాన్ని అనుసరించి జాతినంతటిని ఒకతాటిపై నడిపించి బ్రిటీష్‌పాలనలో ఉన్న సామ్రాజ్యాన్ని శాంతి మార్గాలను అనుసరిస్తూ బ్రిటీష్‌వారిని గడగడలాడించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. బాపూజీ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు నడవాలని అహింసా మార్గాన్ని అవలంబించాలన్నారు. న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి స్వాతంత్ర పోరాటంలో తనదైన అహింసా మార్గంలో ముద్ర వేసి శాంతియుత పోరాటంలో బ్రిటీష్ వారిని తరిమికొట్టి స్వాతంత్ర సముపార్జనకు విశేష కృషిచేసిన మహాత్మాగాంధీ చిరస్మరణీయుడని కీర్తించారు. అనంతరం పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కలెక్టర్

జనగామ, అక్టోబరు 2, ప్రభాతవార్త:
విజయదశమి పర్వదినం పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంలో ఈసేవా రోడ్డులో ఏర్పాటు చేసిన శ్రీదేవి నవరాత్రి వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు ఉత్స వ కమిటీ సభ్యులు కలెక్టర్లను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అన్నారు. ఈసేవా రోడ్డులో ఏర్పాటుచేసిన దేవి అమ్మవారికి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు



పోచమ్మమైదానం, అక్టోబర్ 2, ప్రభాతవార్త
జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం వరంగల్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు తాళ్ళపల్లి ప్రకాష్, హన్మకొండ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గుజ్జు వెంకటేశం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఉపాధ్యాయులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భగా ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర ఉద్యమ పోరాటానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడు, అహింసాయుత మార్గంలోనే పోరాడిన మహనీయుడు బాపూజీ అని ఆయన సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిన మహాత్ముడు గాంధీజీ అని ఆయన కలలుకన్న భారతదేశ అభివృద్ధి, నిర్మాణంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని ఆయన అన్నారు. అనంతరం స్థానికులకు పేద పిల్లలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ మండలాల బాధ్యులు ముదిగొండ శ్రీనివాస్, ఆకోజు కిరణ్, రసం వెంకటేష్, అనుముల రవికుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి మార్గంలో పయనిద్దాం

### – జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:
జాతిపిత మహాత్మాగాంధీ సేవలను స్మరిస్తూ, అహింసా, శాంతియుత మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ కె. శశాంక కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి యువత గాంధీ చూపిన సత్యమార్గంలో పయనిస్తూ అహింస చేయకుండా పయనించాలని కోరారు.



### జిల్లా గ్రంధాలయంలో

జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయంలో మహాత్మా గాంధీ 153వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, లైబ్రేరియన్ జి. విజేందర్, రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, పిదుగుల వెంకన్న, పి. శశాంక్, వీరన్న, వెంకన్న, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి దళితులు మోసపోవద్దు

### ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



జఫర్‌గడ్, అక్టోబరు 2, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు వస్తుందని దళితులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి(ఐ) గ్రామంలో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. దళిత బంధుప్రవేశపెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల బాంధవ్యుడు అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని, ఈ గ్రామంలో చూసిన సైతం టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు తప్ప మరొకటి కనబడడం లేదని అన్నారు. దళితులు తొందరపడి దళితబంద్ రావడంకోసం ఎవరిని ఆశ్రయించవద్దని, ప్రతీ దళిత కుటుంబానికి రావడం జరుగుతుందన్నారు. తమ్మడపల్లి గ్రామంలో మహిళలకోసం కమ్యూనిటిహాల్ మంజూరు చేస్తానని, అలాగే అంతర్గత సీసీరోడ్లకోసం నిధులు వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ చైర్మన్‌కృష్ణారెడ్డి, పీఏసీఎస్‌చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, సర్పంచ్‌లు మంద మల్లేశ్, సంపత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, గాదెపాక సువర్ణ, అయోధ్య, ఎంపీటీసీలు ఎడ్ల వెంకటస్వామి, దేవేందర్, నాయులు రాజేష్‌నాయక్, మోహన్‌రావు, వెంకన్న, ఉపసర్పంచ్ రవికుమార్, కడియం వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం పోలీసులమని చెప్పి డబ్బులు కాజేశారు

ధర్మసాగర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త
సైబర్ క్రైమ్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల సోమదేవరపల్లికి చెందిన గంద్రాతి సతీష్ అనే వ్యక్తికి సైబర్ క్రైం పోలీసులమని చెప్పి అతని దగ్గర 37వేల రూపాయలు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సోమదేవరపల్లికి చెందిన గంద్రాతి సతీష్ అనే వ్యక్తికి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తాము సైబర్ క్రైం నుంచి ఫోన్ చేస్తున్నామని, తమ ఫోన్ నెం. పై ఆరు రకాల కంప్లైంట్స్ వచ్చాయని, ఆ కంప్లైంట్‌పై కేసులు కాకూడదంటే తమకు ఒక్కో కంప్లైంట్‌పై రూ. 6వేల 150లు చెల్లించాలని, లేదంటే తమ ఇంటికి పోలీసులు వచ్చి అరెస్టు చేస్తామని చెప్పి సతీష్ అనే వ్యక్తిని భయభ్రాతులకు గురిచేయగా వారికి రూ. 37వేల ఫోన్ పే చేశాడు. మరుసటి రోజు అదేవిధంగా ఫోన్ చేయగా సతీషనకు అనుమానం వచ్చి 1930 నెంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైం పోలీసులకు సమాచారం అందించగా, కంప్లైంట్ పై కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ధర్మసాగర్ సీఐ వంటేరు రమేష్ తెలిపారు.